సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
గురువారం 19 ఫిబ్రవరి 2026
పేజీలు 8

# ఖాళీగా ఉన్న 7,870 హౌస్ ప్లాట్లను రద్దు చేయండి

**వాటిని కొత్త లబ్ధిదారులకు ఇవ్వాలి**

**జగనన్న లేఅవుట్ల కేటాయింపులపై చర్చ**

**మార్కాపురం ఎమ్మెల్యేకందుల నారాయణరెడ్డి**

సూర్యప్రతినిధి, ఒంగోలు



రాష్ట్ర శాసనసభలో బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన జగనన్న హౌసింగ్ లేఅవుట్లలో జరిగిన అసంబద్ధ కేటాయింపుల అంశాన్ని ప్రస్తావించారు. తన నియోజ కవర్గంలో నాలుగు మండ లాలు, రెండు మున్సిపాలి టీలు ఉన్నాయని, ఆ ప్రాంతా ల్లో మొత్తం 14,280 హౌస్ ప్లాట్లు కేటాయించినట్లు తెలిపారు. అయితే వాటిలో కేవలం 6,400 లబ్ధిదారులతో మాత్రమే ప్లాట్లు ఫిల్ చేశారని, మిగిలిన 7,870 ప్లాట్లు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఖాళీగా ఉన్న ఈ స్థలాల్లో కనీసం ఇళ్ల నిర్మాణం లేదా పునాదులు కూడా వేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్లాట్లను రద్దు చేసి, నిజమైన అర్హులైన నూతన లబ్ధిదారులకు కేటాయిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇలా చేస్తే ప్రభుత్వ ఖజానాకు కూడా ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. హౌసింగ్ శాఖ మంత్రి ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకుని అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేటాయింపులపై సమగ్ర సమీక్ష చేపట్టి, నిజమైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమం దృష్ట్యా హౌసింగ్ పథకాల్లో పారదర్శకత అత్యవసరమని స్పష్టం చేశారు.

# రొంపేరు పునరుద్ధరణకు రూ.26.50 కోట్లు విడుదల

**మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు**





పర్చూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని రొంపేరు రైట్ ఆర్మ్ డ్రెయిన్‌ను డ్రెడ్జింగ్ చేపట్టేందుకు ఈ నిధులు చేయడంతో బుధవారం ఎమ్మెల్యే ఏలూరి మంగళగిరిలో మంత్రి నిమ్మల రామానాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రొంపేరు పరివాహక ప్రాంతాల్లో వరదల సమయంలో వరద నీటితో పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా సిల్ట్ పేరుకుపోవడంతో డ్రెయిన్‌లో నీటి ప్రవాహం మందగించి వరద ముప్పు పెరిగి సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన వివరించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో డ్రెడ్జింగ్ పనులు పూర్తయితే సుమారు 75 వేల ఎకరాలకు వరద ముప్పు తగ్గి రైతులకు ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించనున్నట్లు తెలిపారు. రైతు ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల పక్షాన మంత్రికి ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలియజేసి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



క్షేత్రస్థాయిలో పర్యటనలతో తనకంటూ ప్రత్యేకత

# ప్రత్యక్ష పర్యటనలు

# ఆమె ప్రత్యేకత

- పొగాకు మహిళా రైతులతో కూర్చొని చర్చించిన జెసి కల్పనాకుమారి
- చీమకుర్తి మండలం చంద్రపాడులో శనగ పంట తనిఖీ
- పొగాకు రైతులతో కూర్చొని సాగు సమస్యలపై ఆరా

**అధికారుల పనితీరు నాలుగు గోడల మధ్యే అనుకునే భావనకు భిన్నంగా, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టి రైతుల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. చీమకుర్తి మండల పర్యటనలో భాగంగా పొగాకు మహిళా రైతులతో కూర్చొని సాగు ఇబ్బందులపై ఆరా తీసి, సాగు చేసిన శనగ పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నమోదు చేసిన వివరాలు, భౌతిక స్థితిగతులు సరిపోతున్నాయా అన్న అంశంపై సమగ్రంగా ఆరా తీశారు. పనితీరులో ఆమె తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు.**

వివరాలు 8లో



# 25న సీఎం చంద్రబాబు పర్యటన

**కొత్తూరు, గంటవానిపల్లి గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ పి.రాజాబాబు**

**సీఎం పర్యటన ప్రాంతాలను ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌తో కలిసి పరిశీలన**

**పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం**



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్ : దోర్నాల మండలంలో ఈనెల 25న ముఖ్య మంత్రి పర్యటన ఖరారైనట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వెల్లడించారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి మండలంలోని కొత్తూరు, గంటవానిపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రాజెక్టు ఫీడర్, కెనాల్, ముఖ్యమంత్రి హెలిప్యాడ్, సభా ప్రాంగణ స్థలాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. సీఎం పర్యటన కన్వాయ్ వెళ్లే గ్రామాల్లో రోడ్లు, విద్యుత్ లైన్లు చెట్లు సీఎం కాన్వాయ్ కి అడ్డంకులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఫీడర్ కెనాల్ వద్ద ముఖ్యమంత్రి భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. ఈ పర్యటనపై మరోసారి జిల్లా ఎస్పీతో కలిసి తాను పరిశీలిస్తానని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, వెలిగొండ ప్రాజెక్టు ఎస్సీ అబూద్‌అలీ, పంచాయతీరాజ్ ఈఈ సుబ్బారెడ్డి, డీఎస్పీ నాగరాజు, మండలంలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వెలుగొండ ప్రాజెక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో లోకేష్ ఆత్మీయ భేటీ

సూర్యప్రతినిధి, ఒంగోలు

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజా ప్రతినిధులతో పాటు వారి కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యం పెంపొందించేందుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కుటుంబాల పాత్రపై చర్చించనున్నారు. ప్రజాసేవలో ఎమ్మెల్యేల కు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో కీలకమని మంత్రి భావిస్తున్నారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరగనుంది. ఎమ్మెల్యేల కుటుంబాల తో సత్సంబంధాలు నెలకొల్పడం ద్వారా మరింత సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశానికి ఒంగోలు పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు హాజరు కానున్నారు.



## పార్లమెంట్ అనుబంధ సంఘాలపై కసరత్తు

8 లో...

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన టి.ప్రకృతాంబ మరియు అమృతలూరు మండలం గోవాడ గ్రామానికి చెందిన అమృతలూరి జ్యోతి లు అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స లు చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయాలని కోరుతూ వారి బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మొత్తం మంజూరయ్యాయి.టి.ప్రకృతాంబ కు రూ 2,70,768 లు,అమృతలూరి జ్యోతి కి రూ 1,79,198 లు ఇద్దరికీ కలిపి మొత్తం రూ 4,49,966 లు మంజూరు చేయబడింది.మంజూరు అయిన ఎల్ ఓ సి పత్రాలను మాజీ మంత్రి మరియు వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు బాధితుల కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి గారికి మరియు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పోతినివారిపాలెం గ్రామం నందు బుధవారం నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఎడ్యుకేషన్ బోర్డు డైరెక్టర్ తిరుమల శెట్టి శ్రీహరి, గ్రామ సర్పంచ్ పోతన శ్రీనివాసరావు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కారంచేడు మండల వ్యాప్తంగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో గ్రామాలలో మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్ర మాలు జరుగుతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్షమని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి, ఇంజనీరింగ్ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పాఠశాలలను సందర్శించిన ఎంఈవో

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని స్వర్ణ, కొడవలివారిపాలెం జడ్పీ హైస్కూల్ లను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల నందు విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం, మరియు మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ- 2 వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు ,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాలకు మైక్ సెట్, కుర్చీలు పంపిణీ

పర్చూరు, మేజర్‌న్యూస్: కొల్లా సాకేత్ ఫౌండేషన్ వారి తరఫున నాగుబడి సుబ్బారావు మండలంలోని కొమ్మరనేని వారి పాలెం యూపీ పాఠశాలకు. బుధవారం 15 వేల రూపాయల విలువైన మైక్ సెట్ తో కుర్చీలను బహుకరించారు పాఠశాల. అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తామని రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్. అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు . కొల్లా సాకేత్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ నాగుబైరు శ్రీనివాసరావు ,కార్యదర్శి కోమటి ఆంజనేయులు , సభ్యులు మున్నంగి వెంకటసుబ్బయ్య, దూలిపల్లి సత్యనారాయణ లక్ష్మణ రావు పాల్గొన్నారు.

## జీవనోపాధి ప్రణాళిక గురించి శిక్షణ



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు వెలుగు కార్యాలయంలో ఈనారి మరియు సి.ఆర్.పి.లకు ఎస్.హెచ్.జి జీవనోపాధి ప్రణాళిక గురించి శిక్షణా కార్యక్రమం జరిగింది. దీనికి సంబంధించి ప్రతి ఒక్క సభ్యురాలికి జీవనోపాదులు గురించి సర్వే చేయడానికి యాప్ ను ఇవ్వడం జరిగింది. దీనిలో ప్రతి ఒక్క సభ్యురాలు వివరాలు నమోదు చేయాలని వివరించారు. దీనివలన సభ్యురాలికి సంబంధించి జీవనోపాధి ఎంపిక మరియు వారికి తగిన సాంకేతిక మరియు ఆర్థిక సహాయం చేయడానికి దీని ద్వారా సులభతరం అవుతుందని ఈ శిక్షణ కార్యక్రమం గురించి ఏపిఎం అనురాధ తెలియజేశారు. కార్యక్రమంలో సీసీలు వివో ఏలు మరియు సీఆర్పీలు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు విశేష స్పందన



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివ సహకారంతో శ్రీమతి కూనపురెడ్డి ప్రమీల రాణి డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో 18 కంపెనీలు. పాల్గొనగా 242 మంది మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో 98 మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి శ్రీమతి మాధవి తెలియజేశారు. పర్చూరు ఏఎంసీ చైర్మన్ శ్రీ గుంజి వెంకటరావు మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇదేవిధంగా ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ముందు ఉంటుందని గతంలో ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి భవిష్యతకు ఒక భరోసా కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కృష్ణా,కళాశాల కరెస్పాండెంట్ ఒగ్గిశెట్టి నరసింహారావు , రాష్ట్ర టిడిపి మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షంషుద్దీన్ , , పర్చూరు ఎంపీడీవో శ్రీ ప్రద్యుమ్న కుమార్ బి ఏ ఆర్ & టి ఏ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శేషు కుమారి నైపుణ్యాభి వృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల సమాఖ్య కార్యాలయంలో సిఆర్పీలు, వివోఏలకు శిక్షణ

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఈ-నారి, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సిఆర్పీ) శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఏపీఎం మోహన్ రావు మాట్లాడుతూ మహిళా సంఘాలు డిజిటల్ మరియు ఫైనాన్షియల్ నిర్వహణ, మహిళా సంఘాల బలోపేతానికి ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో సేవల విస్తరణ, స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి సీఆర్పీల పాత్ర ముఖ్యమని అన్నారు.సభ్యులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మొబైల్ యాప్‌ల ద్వారా డ్వాక్రా సంఘాల లావాదేవీలు, “మన డబ్బులు - మన లెక్కలు“ యాప్ నిర్వహణ, ఆన్‌లైన్ రుణాలు, బ్యాంక్ వాయిదాల చెల్లింపులపై తదితర అంశాలపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో సీఆర్పీలు వివోఏలు సీసీలు పాల్గొన్నారు.

## సింగరకొండ తిరునాళ్లలో సౌండ్ పొల్యూషన్ నియంత్రించాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: మార్చి రెండవ తేదీన జరగనున్న సింగరకొండ వార్షిక తిరునాళ్ల లో సౌండ్ పొల్యూషన్ నియంత్రించాలని అద్దంకి పట్టణ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆర్డిఓ లక్ష్మీప్రసన్నకు వినతిపత్రం అందించారు. ప్రజా సంఘాల తరపున పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూ ర్తులు మాట్లాడుతూ తిరునాళ్లలో విద్యుత్ ప్రభల నిర్వహకులు ఒక్కో ప్రభ దగ్గర 250 మైకుల వరకు ఏర్పాటు చేస్తున్నారని వీటి ద్వారా వృద్ధులు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మైక్ సెట్‌లను తగ్గించే దిశలో అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, జిల్లా ప్రజారోగ్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కావూరు రఘు చంద్, రిటైర్డ్ ఆర్మీ సిహెచ్ శేషారెడ్డి, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు, ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ వై హనుమంతరావు గారి సంతకాలతో కూడిన వినతి పత్రమును ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మం డల తాసిల్దార్ జి చరణ్, సీఐ సుబ్బరాజు కు అందించారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేట పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు మన్నం శ్రీదేవి ఆధ్వర్యంలో నో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజములో మత్తు పదార్థాలకు అలవాటు పడి విద్యార్థులు తమ భావితరాల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని దీనిపై అవగాహన కలిగి ఉండి మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరముగా ఉండాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పట్టణములో ర్యాలీ నిర్వహించి ప్రజలకు నో డ్రగ్స్ గురించి అవగాహన సదస్సు పట్టణ ప్రజలకు తెలియజేశారు.

## రబీ సీజనుకు సరిపడా యూరియా: కలెక్టర్



సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లాలో రబీ సీజను కు సంబంధించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి బుధవారం నుండి రాబోయే 21 రోజులకు గాను 7382 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉదన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1345 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 705 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీలలో 136 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2245 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 2718 మెట్రిక్ టన్నులు టోకు వ్యాపారుల దగ్గర 204 మెట్రిక్ టన్నులు కంపెనీ గోదాములలో 29 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50. యూరియా ను ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.

## నేటి నుంచి ఈస్టర్ శ్రమల దినాలు ప్రారంభం

రేపల్లె , మేజర్‌న్యూస్: క్రైస్తవులు ఎంతో నిష్టగా పాటించే ఈస్టర్ శ్రమల దినాలు బుధవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ తరువాత అత్యధికులు జరుపుకునే పండుగ ఈస్టర్ పండుగ సందర్భంగా నేటినుంచి 40 రోజులపాటు కటిక ఉపవాసంతో ఈ శ్రమల దినాలను క్రైస్తవులు పాటిస్తారు. ఏసుప్రభు శిలువలో చనిపోవడానికి 40 రోజుల ముందు నుంచి ఉపవాసంతో మాంసాహారాన్ని మానివేసి ఈ దీక్షలు చేస్తారు. ఈ సందర్భంగా ప్రతి ప్రార్థన మందిరంలో ఈస్టర్ ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు జరుగుతాయి. ఏసుప్రభువు సిలువలో పడిన శ్రమలు పలికిన ఏడు మాటలు గురించి ప్రత్యేకంగా దైవ సేవకులు సందేశమిస్తారు.

## ముస్లింలకు సోదరులకు మంత్రి శుభాకాంక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమ వుతున్న సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని ముస్లిం సోదరీ సోదరులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు నియమ నిష్టలతో కఠిన ఉప వాస వ్రతం ఆచరించే ఈ పుణ్య రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమై నది అని ఆయన అన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే జీవి తమని, రంజాన్ మాసం కూడా అదే గొప్ప సందేశం ఇస్తుందన్నారు.

# స్వర్ణ సలోమి కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలి

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మండలంలోని గంగపాలెంలో పచ్చి పొగాకు ట్రాక్టర్ తిరగబడి మృతి చెందిన పట్టపు రత్తమ్మ, స్వర్ణ సలోమి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవా లని వ్యవ సాయ కార్మిక సంఘం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధ వారం గంగపాలెంలోని మృతుల కుటుంబాలను సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంక టేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.సుభాను పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పచ్చి పొగాకు కూలీలు రేయనకా పగలనకా చాకిరి చేస్తేగాని వాళ్ల కుటుంబాలు గడవడం కష్టంగా ఉన్న స్థితిలో గోరుచుట్టుపై రోకలి పోటు లాగా ఇద్దరు మృతి చెందడం 4గురికి పాక్షికంగా దెబ్బలు తగలడం వలన వీరిని వీరి కుటుంబాల్ని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. పొగాకులో పనిచేస్తున్న కూలీలకు పొగాకు కూలీల రక్షణ చట్టం తీసుకువచ్చి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.మృతి చెందిన రత్తమ్మ సలోమి కుటుంబాలకు నష్టపరిహారం 10 లక్షలు చొప్పున ఇవ్వా లని వారి కుటుం బాలలో ఒకరికి ఉద్యో గం ఇవ్వాలని ఒక్కొక్క కుటుంబానికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలని పాక్షికంగా దెబ్బలు తగిలిన చెంచమ్మ, శారమ్మ, స్వప్న, శివరామయ్య లకు, ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ప్రభుత్వం ఇవ్వాలని, వ్యవసాయ కార్మిక సంఘం, మరియు సిఐటియు కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పాక్షికంగా దెబ్బలు తగిలిన నలుగురు పనికి వెళ్లలేరు కాబట్టి, వారికి , పనికి రాని రోజుల్లో కూడా వారి కూలి వారికి చెందే ఏర్పాటు చేయాలని, జి వెంకటేశ్వర్లు, సుభాన్ కోరారు.





## చాట్లగడ్డ ఎమేలమ్మ అంత్యక్రియల్లో సుచిత్ర వీరయ్యచౌదరి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: చేకూరపాడు, మద్దిరాలపాడు గ్రామాల మధ్యలో జరిగిన పొగాకు కూలీల రోడ్డు ప్రమాదంలో మరణించిన చాట్ల గడ్డ ఎమేలమ్మ పార్థివ దేహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి ఘన నివాళులర్పించారు. పూలమాల వేసిన నివాళు లర్పించి, స్వయంగా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుచిత్ర కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి తెలుగుదేశం పార్టీ అన్ని విధాల మీ కొండగా ఉంటుందని అండగా ఉంటుందని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఊరి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### ఇరువురికి గాయాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: బైకును ఆర్టీసీ బస్సు ఢీకొనడం తో ఇరువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం సాయంత్రం చీమకుర్తి తూర్పు బైపాస్ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బైక్‌పై పెయింట్ పనుల నిమిత్తం వెళుతున్న సిహెచ్ రాజేష్, గజ్జల కోటయ్యలను తూర్పు బైపాస్ వచ్చేసరికి ఆర్టీసీ బస్సు బైకును ఢీ కొట్టడంతో బైక్ పైన ఉన్న కోటయ్య రాజేష్‌లకు గాయాల య్యాయి. స్థానికులు 108కు సమాచారాన్ని ఇవ్వడంతో క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## నేడు ఉప్పలపాడులో శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

### – దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి –



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం ఉదయం 9గంటలకు మండలంలోని ఉప్ప లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశం సందర్భంగా వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, కుటుంబసభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గురువారం తెల్లవారుజామున ఉప్పలపాడు గ్రామంలో మాచే నూతనంగా నిర్మించిన గృహప్రవేశం అనంతరం ఉదయం 9 గంటల నుండి ప్రముఖ వేదపండితుల అధ్వర్యంలో కలియుగ వైకుంఠ శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ప్రజలు ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, అభిమానులు ప్రతిఒక్కరు పాల్గొని నూతన గృహప్రవేశం సందర్భంగా ఆశీర్వాదాలు అందజేసి తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు.

## తపాలా భీమా జీవితానికి ఆర్థిక భరోసా: జాఫర్ సాధిక్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం తపాలా డివిషనల్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్య క్రమంలో గ్రామీణ తపాలా జీవిత భీమా (ఆర్‌పిఎల్‌ఐ) చెక్కును పల్లమల్లి గ్రామం, చీమకుర్తి మండలంకి చెందిన లబ్ధిదారులు పెరికాల ఆంజనేయులు కుటుం బానికి అందచేశారు. పాలసీదారుడు ఐదు లక్షల విలువ చేసే పోస్టల్ భీమా తీసుకుని, ఐదు సంవత్స రాల తరువాత ప్రమాదవశాత్తు మరణించడంతో అక్షరాలా ఏడు లక్షల పంతొమ్మిది వేల రూపాయల చెక్కును ప్రకాశం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీసర్ ఎండి జాఫర్ సాధిక్ పాలసీ దారుడి కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా జాఫర్ సాధిక్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీసులలో జీవిత భీమా ఇతర భీమా సంస్థలతో పోలిస్తే తక్కువ ప్రీమియం, ఎక్కువ బోనస్‌తో లభిస్తుందన్నారు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ప్రధాన తపాలా కార్యాలయ పోస్టుమాస్టర్ బి. శ్రీనివాసరావు, పల్లమల్లి గ్రామ బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఎస్‌కె మీరా వలి తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల బీచ్ అభివృద్ధిపై గోవా పర్యటన

సూర్య ప్రతినిధి, బాపట్ల : బాపట్ల సాగర తీరాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది.పర్యాటక రంగం లో ముందంజలో ఉన్న గోవా రాష్ట్రంలోని అభివృద్ధి నమూనాలు, నిర్వహణ విధానాలను అధ్యయనం చేయడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం బుధవారం గోవా పర్యటనకు బయలుదేరింది. ఈ నెల 19నుంచి 22 వరకు జరగనున్న ఈ పర్యటనలో బృంద సభ్యులు గోవాలోని ప్రముఖ బీచ్‌లు, పర్యాటక ప్రాంతా లను సందర్శించనున్నారు. తీర ప్రాంతాల్లో పరిశుభ్రత నిర్వహణ, పర్యాటకుల భద్రతా చర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ విధానాలపై గోవా పర్యాటక శాఖ అధికారులతో సమావేశమై చర్చిం చనున్నారు.బాపట్ల తీరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పనలో ఈ అధ్యయనం తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.



## శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్సను కలిసిన కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరి అల్లు తనూజ, శ్రీనివాసులు కుమారుడు అల్లు వెంకట్ వివాహం మార్చి 5వ తేదీన విజయవాడలో జరుగుతుంది. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణను కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పరిశీలన



దొనకొండ,మేజర్‌న్యూస్: మండలంలోని గంగాదేవిపల్లి పంచాయతీలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు బుధ వారం పరిశీలించారు. ఎస్‌డబ్ల్యుపిసిలో ఎటువంటి కార్య కలాపాలు జరగకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. హరిత రాయబారులు హౌస్ హోల్డ్స్ వద్ద తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ అభివృద్ధి అధికారికి షోకాస్ నోటీసు జారీ చేశారు. చేయాలని కేంద్రాన్ని ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రంలో పూర్తిస్థాయి కార్యకలాపాలు జరిగేలాచర్యలు తీసు కోవాలని పంచాయతీ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.

## అల్లా కరుణతో సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్యే

బాపట్ల మేజర్ న్యూస్: ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష నెల ప్రారంభం సందర్భంగా శుభాకాంక్షలు రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ నెల రోజులు సూర్యోదయానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమం వరకు కనీసం మంచినీళ్లు కూడా ముట్టుకోకుండా కటిక ఉపవాసం చేస్తున్నటువంటి ముస్లిం సోదర సోదరీమణులకు ఈ ఉపవాస దీక్షలు ఆ అల్లా కరుణతో చల్లగా సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆ అల్లా ను ప్రార్థించారు.

## టిఆర్ఆర్‌లో కవి సమ్మేళనం



కందుకూరు, మేజర్‌న్యూస్: టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు విశ్వ సాహితీ కళావేదిక, ఆంధ్రప్రదేశ్ మరియు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలుగు విభాగం ఆధ్వర్యం లో నవయువ కవి సమ్మేళనం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉన్నత విలువలు కలిగి ఉండాలని ఉద్భోదించారు. తమ తల్లిదండ్రుల యొక్క కష్టాన్ని అర్థం చేసుకొని, అధ్యాపకుల యొక్క మార్గ నిర్దేశకత్వాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకి చేరుకోవాలని తెలియ జేశారు. తమ జీవితంలోని అనేక విశేషాలని తెలియపరుస్తూ, ఉదాహరణల ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఒంగోలుకు చెందిన నెక్స్ట్ జెన్ పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ కె మురళీధర్ రెడ్డి, కోగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ గజల్ శ్రీనివాస్ తమ గురువుగారని, వారి స్ఫూర్తితోనే తాము తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే ఒంగోలులో ప్రపంచ బాలల తెలుగు మహాసభలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో విశ్వసాహితీ కళావేదిక వ్యవస్థాపక అధ్య క్షులు కొల్లి రమావతి, డాక్టర్ రంగిశెట్టి రమేష్, డాక్టర్ బి వి రమణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్, డాక్టర్ కే.సుజాత మరియు సిహెచ్. అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

### పోయినది

బాపట్ల జిల్లా, నగరం మండ లం, నగరం గ్రామ కాపురస్తులు దోనేపూడి చిట్టియ్య గారి కుమా రుడు దోనేపూడి స్టాలిన్‌బాబు అను నేను నా అమ్మమ్మ అయిన చిన్నం సంపూర్ణమ్మ గారి ద్వారా గిఫ్ట్ డీడ్ పొంది ది.18.02.2026వ తేదీన రేపల్లె సబ్ రిజిస్ట్రారు వారి కార్యాల యం ద.నెం. 3698/2013రు, తేది 12-08-2013న రిజిష్టరు కాబ డిన గిఫ్ట్ డీడ్ ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ తీయించు టకు సంచిలో పెట్టుకొని నా ఇంటి వద్ద నుంచి నగరం సెంటర్‌లోని జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినది. దొరికిన వారు ఈక్రింది మొబైల్ నెం.98662 71800లో సంప్రదించగలరు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# 22న టిడిపి పార్లమెంట్ కార్యాలయానికి శంకుస్థాపన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పార్లమెంటు టిడిపి కార్యాలయాన్ని ఈనెల 22న శంకుస్థాపన చేయనున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. పట్టణానికి సమీపంలో బధిరుల ఆశ్రమం ప్రక్కన ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల విస్తీర్ణంలో అన్ని అనుమతులతో నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే రోజు జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులుగా చలగల రాజశేఖర్ బాబును అధిష్టానం నియమించిన సందర్భంలో ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పార్టీ



కార్యకర్తలు అభిమానులు అందరూ పార్టీ కార్యాలయ శంకుస్థాపనకు, జిల్లా అధ్యక్షుడు గా నియమించబడిన సలగల రాజశేఖర్ బాబు ప్రమాణ స్వీకారానికి హాజరవ్వాలని కోరారు. బావుడా చైర్మన్, బాపట్ల జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ బాబు మాట్లాడుతూ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నన్ను నమ్మి నాకు బాపట్ల జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించిన అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో పనిచేస్తానని పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, జిల్లాలోని పార్టీ నాయకులను కార్యకర్తలను, సమన్వయం చేసి ముందుకు తీసుకె ళ్తానని తెలిపారు నా ప్రమాణ స్వీకారానికి పార్టీ అభిమానులు, కార్యకర్తలు అందరూ కూడా పెద్ద సంఖ్యలో హాజరవాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పట్టణ నాయకులు ఫరీద్ రామారావు పివి పాలెం తెలు గుదేశం పార్టీ నాయకులు సయ్యద్ నిజాం తదితరు పాల్గొన్నారు



## పాఠశాలలో ఏక్ భారత్.. శ్రేష్ట భారత్

వేమూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని పీఎం శ్రీ జిల్లాపరిషద్ ఉన్నత పాఠ శాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమము లొ భాగముగా భరతదేశములోని వివిధ రాష్ట్రాలు అయిన పంజాబ్,కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర లకు సంబంధిం చిన వస్త్రాధారణ, రాష్ట్ర పక్షులు,జంతువులు, భాషలు, పువ్వులు మొదలైన వాటి గురుంచి విద్యార్థులు వివరిం చారు.ఎన్ని భాషలున్నా,ఎన్ని రాష్ట్రములువున్నా మనందరము ముందు భారతీయులము అని నినదించారు. సర్వశిక్ష అభియాన్ వారి ఆదేశాములకు అనుగుణముగా పీఎంశ్రీ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమమును ఘనంగా నిర్వహించాము. మధుమయి, భాగ్యమ్మ, దుర్గాదేవి, శాంతిశ్రీ,సత్యవతి, ప్రధానోపాధ్యాయులుకె బదరి నారాయణ,ఎస్ఎంసిచైర్మన్ విజయబాబు, పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు రోటరీ పురస్కారాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులను రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు మంగళవారం రాత్రి రోటరీ క్లబ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ సారధ్యంలో రోటరీ సేవా పురస్కారాలను 3150 రోటరీ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య చేతులు మీదుగా రోటరీ సేవా పురస్కా రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏ.వి.వి ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తున్న యడ్ల సత్యవతిని, బేతనీకాలనీ సచివాలయం నందు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న మేక సుబ్బారావును, దగ్గుమళ్ళీ వారిపాలెం లో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న జీ వెంకటరమణను, పోస్టల్ అసిస్టెంట్‌గా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న బత్తుల నాగేశ్వరరావును, ఉత్తమ పోస్ట్ ఉమెన్ గా అందరి మన్నలను పొందుతున్న జి నాగజ్యోతి లను దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించి, రోటరీ సేవా పురస్కారాలను అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ బాప ట్ల కోశాధికారి కొత్త సుబ్బారావు, ఒకేషనల్ అవార్డ్స్ చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వరరావు, రోటరీ సీనియర్ సభ్యులు హరిబాబు, బూర్లే రామ సుబ్బారావు, రమేష్ బాబు, ఉపేంద్ర గుప్తా, జిట్టా శ్రీనివాసరావు, ఖాసిం, జెవి కృష్ణారావు, కొల్లా శ్రీనివాస రావు, తోట కృష్ణ, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

# కడియాల వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు వెల్లువ





దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వర రావు జన్మదిన వేడుకలను దర్శి నియోజకవర్గ టిడిపి నేతలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నరసరావుపేటలోని టీడీపీ కార్యాలయం నందు బుధవారంభారీ కేక్ కట్ చేసి కడియాల వెంకటేశ్వర రావుకి జన్మదిన శుభాకాంక్షలును దర్శి నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు, కూటమి శ్రేణులు తెలియచేశారు. భారీ గజమాలతో డాక్టర్ వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ కడియాల రమేష్,దర్శి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు దర్శి సొసైటీ బ్యాక్ చైర్మన్ కలువకొలను చంద్రశేఖర్ , దర్శి ఏ.ఎం.సి చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పట్టణ, మండలాల అధ్యక్షులు పిడతల నెమిలయ్య, మరెళ్ల వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, కూరపాటి శ్రీను, చిన్నా, మంగమూరు మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమే పల్లి శ్రీను శంకరాపురం సర్పంచ్ కొరపాటి నారాయణస్వామి, దర్శి నియోజకవర్గ ఐ.టిడిపి అధ్యక్షులు యస్.వి.రామయ్య, సానే సుబ్బయ్య, కర్ణ శ్రీను, శ్రీనాద్, వరగాని పౌలు, వెంకన్న చౌదరి, పిన్నిక రమేష్, రాచకొండ వెంకట్రావు, మన్నెం రమేష్ స్థానిక నేతలు, రూపీనేని రామారావు, పరిశుద్ధరావు, మోడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ రాజబాబు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

మార్కాపురం నూతన కలెక్టరేట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం మార్కాపురం వచ్చిన ఆయన కలెక్టరేట్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తిచేస్తే పరిపాలన అంతా కలెక్టరేట్ నుంచి నిర్వహించేందుకు వెసులుబాటు కలుగుతుందని ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా మెయిన్ రోడ్ నుంచి కలెక్టరేట్ వరకు ఇటీవల ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో



అలసత్వం ప్రదర్శించకుండా ముందుకు సాగాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, తాసిల్దార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థులు

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలులోని మినీ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన చెస్ పోటీలలో చందలూరు నుండి అండర్ 15 విభాగంలో కే.రాజవైష్ణవి ప్రథమ బహుమతిని అండర్ 17 విభాగంలో జి.నవ జయంతి తృతీయ బహుమతిని గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 21వ తేదీ రాష్ట్రస్థాయిలో తిరుపతిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గురు ప్రసాద్, విద్యా



కమిటీ చైర్మన్ బాల నరసింహులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.



## తిరుమలకు 10 వేల కిలోల కూరగాయలు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలోని అన్నప్రసాద వితరణకు ఐదవ సారి పదివేల కిలోల కూరగాయలు బుధవారం ఉదయం దాతలు తరలించారు. స్థానిక గ్రానైట్ వ్యాపారి కామేపల్లి లక్ష్మీప్రసాద్ జొన్న తాళి గ్రామంలోని తమ కామేపల్లి గ్రానైట్ ఫ్యాక్టరీ వద్ద నుండి టి. టి. డి నుండి వచ్చిన ప్రత్యేక వాహనంలో పది వేల కిలోల కూరగాయలు నింపి వేద పండితులు ఆధ్వర్యంలో లక్ష్మీప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల వెంకటేశ్వరుని నామస్మరణలతో కూరగాయల వాహనం తిరుమలకు బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా తిరుమల నుండి వచ్చిన లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

## నిరంతరాయ విద్యుత్తు సరఫరా లక్ష్యం: ఎమ్మెల్యే

వేటపాలెం మేజర్ న్యూస్ : మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ పరిధిలో గౌడ్‌పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శనివారం ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యుత్ రంగాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇటీవల బడ్జెట్‌లో విద్యుత్ శాఖకు గణనీయమైన నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజలు దృష్టి సారించాలని సూచించారు. 2 నుంచి 3 కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వం రూ.60 వేల నుంచి రూ.78 వేల వరకు సబ్సిడీ అందిస్తున్నదని తెలిపారు. అవసరానికి మించిన విద్యుత్‌ను



ప్రభుత్వానికి విక్రయించే అవకాశం కూడా ఉందన్నారు. కార్యక్రమంలో పందిళ్ళపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలచంద్ర, మండల అధ్యక్షుడు సీతారామాంజనేయులు, రామన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షు డు ఉమ్మిటి శంకర్, చప్పిడి వెంకట్రావు, జనసేన నాయ కుడు ఆర్కే నాయుడు, పసుపులేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహకార సంఘాలకు రూ.2.40 కోట్లు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండల కేంద్రంలో జెండర్ రిసోర్స్ కేంద్రాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య బుధవారం ప్రారంభించారు. అనంతరం మండలంలోని 12 స్వయం సహకార సంఘాలకు మొత్తం రూ.2.40 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారతకు జెండర్ వనరుల కేంద్రం దోహదపడుతుందని తెలిపారు. సహాయం కోరే వారికి అవసరమైన సమాచారాన్ని అందించడంతో పాటు హక్కులు, బాధ్యతలపై న్యాయ సలహాలు ఇవ్వబడతాయని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఇదే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై కార్లు, ముద్ర రుణాల ద్వారా పిండి యంత్రాలు, లబ్ధిదారులకు అందజేశారు. ఎస్సీల ఆర్థిక స్థితిని మెరుగు



పరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, మండల అధ్యక్షుడు సీతారామాంజనేయులు, గ్రామ అధ్యక్షులు పోతురాజు, మాచర్ల సాంబశివరావు, కూటమి నాయకులు, ఏపీఎం అంజిబాబు, ఆంధ్ర గ్రామీణ బ్యాంక్ అధికారులు సువాసిని, మాధురి, చంద్రవంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపవాసదీక్ష జేబు క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు,మేజర్‌న్యూస్: ముస్లిం సోదరులు అత్యంత పరమ పవిత్రంగా భావించే రంజాన్ మాసానికి సంబంధించిన" ఉపవాస దీక్ష – నియమాలు" జేబు క్యాలెండర్ను రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు సచివాలయంలో మంత్రి చాంబర్లో టిడిపి ముస్లిం మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మోతాదుభాషా ఆధ్వర్యంలో "గొట్టిపాటి సైన్యం" తయారుచేసిన జేబు క్యాలెండర్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోతాదు భాషా తో పాటు బాజీమసూద్ (కొమ్మలపాడు) కరీం (మనికేశ్వరం) మీరావలి (అలవలపాడు) మదీనా(కొమ్మలపాడు) మన్నేపల్లి ఖాదర్ మస్తాన్( కొమ్మల పాడు) ఖాదర్‌భాషా (మినెకల్లు) పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 7వ వార్డు కొత్తూరు బీసి కాలనీ, చింతగుంట్ల బజార్‌లో డ్రైనేజి నిర్మాణానికి రూ.14లక్షల 90వేలు మంజూరయ్యాయి. బుధవారం డ్రైనేజి నిర్మాణ పనులకు మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, క్లస్టర్ ఇంచార్జీలు బుల్లా బాబు, షేక్ రహ్మాన్, ఒంగోలు పార్లమెంట్ సహాయక కార్యదర్శి షేక్ షరీఫ్, కరణం అరుణమ్మ,పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెన్న శ్రీనివాసులు రెడ్డి, ఏనుగు శ్రీనివాసులు రెడ్డి, గుడిపాటి ఖాదర్, చొప్పరపు తిరుపతయ్య, కుంచం జాకరయ్య, ముకుంద నాయుడు,ఉండేలా శ్రీను, రామకృష్ణ, రమేష్, రవి కుమార్, శ్రీను, అల్లూరి రెడ్డి, బాలాజీ, నాగేంద్ర, నీలిశెట్టి అంజి నాయుడు, నాగ పాతూరు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

## పారిశుద్ధ్య సిబ్బందికి కమిషనర్ వెంకటేశ్వరరావు ఆదేశాలు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలో దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం సిబ్బందిని కమిషనర్ కే. వెంకటేశ్వరరావు ఆదేశించారు. పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో బుధవారం ఆయన తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. షెడ్యూలు ప్రకారం ప్రతి డివిజన్లో ఫాగింగ్ నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఖాళీ స్థలాల్లో ఆయిల్ బాల్స్ వదలాలని ఆదేశించారు. పెద్ద పెద్ద మురుగు కాలువలలో అవసరమైతే డ్రోన్ల ద్వారా ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. నగరంలో వివిధ దుకాణాల నుంచి రావలసిన ట్రేడ్ లైసెన్సులు త్వరితగతిన వసూలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, సానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, ఇన్స్పెక్టర్ షేక్ బాజ్జి, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

# డేంజన్ జోన్‌లో కరెంట్ స్తంభాలు

యరజర్ల రూట్‌లో పంట పొలాల్లో బాగా వరిగిన కరెంట్ స్తంభాలు

కిందకు వేలాడుతున్న కరెంట్ తీగలు

భయాందోళనలో కూలీలు, స్తంబాలను సరిచేయాలని విద్యుత్ శాఖకు విజ్ఞప్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నుండి యరజర్ల వెళ్లే రోడ్డు మార్గంలో కరెంట్ స్తంబాలు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. పంట పొలాల్లో నుండి కరెంట్ స్తంభాలు వెళ్లాయి. సుమారు 6, 7 కరెంట్ స్తంభాలు ఒక పక్కకు బాగా వరిగిపోయాయి. దీంతో కరెంట్ తీగలు క్రిందకు వేలాడుతున్నాయి. అనునిత్యం పంట పొలాల్లో పనులు జరుగుతుంటాయి. క్రిందకు వేలాడుతున్న హై వొల్టేజ్ తీగలతో కూలీలు భయాందోలన చెందుతున్నారు. పంట పొలాల్లోకి పనుల నిమిత్తం వెళ్లాలంటే జంకుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి పంట పొలాల్లో వరిగిన కరెంట్ స్తంబాలను సరిచేసేలా వేగవంత చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈదా సుధాకర్‌రెడ్డితో పాటు ఆ ప్రాంత ప్రజలు కోరారు. లేదంటే ఏదొక రోజు ప్రమాదం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

# అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు చీమకుర్తి తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం 107-సంతనూతలపాడు(ఎస్.సి), అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చీమకుర్తి, యస్.యన్.పాడు. మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల తహాశీల్దార్లు, మునిసిపల్ కమీషనర్, చీమకుర్తి, పార్టీల రాజకీయ ప్రతి నిధులతో ఒంగోలు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కె.ఆర్.ఆర్.సి కె.మాధురి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 2002 ఓటర్ లిస్టులోని పేర్లు, ప్రస్తుతం ఉన్న 2026 ఓటర్ లిస్టు పేర్లులను ప్రతి బూత్ లెవెల్ అధికారి మ్యాపింగ్, యాడ్ ప్రోజినీ చేయమని సీఈఓ ఆఫీసు నుండి ఆదేశము జారీ చేసి యున్నారు. ప్రతి బూత్ లెవెల్ అధికారులు(బి.ఎల్.ఓ)లు ఇప్పటి వరకు మ్యాపింగ్, యాడ్ ప్రోజినీను 76.93శాతం వరకు చేశారు. ప్రస్తుతం కలర్ ఓటరు జాబితాలోని ఓటరు పేర్లు, రిలేటివ్ పేరు, మొబైల్ నెంబరు, రిలేషన్ టైపు, హౌస్ నెంబరు, డేట్ అఫ్ బర్త్ తప్పులు, బ్లాకు, వైట్, స్మాల్ ఫొటోస్, పూర్ క్వాలిటీ ఇమ్మేజేస్, నాన్ హ్యూమన్ ఫొటోస్ సరిగా లేని వాటిని గుర్తించి వాటికీ ప్రతి బూత్ లెవెల్ అధికారి ఫారం 8 కరెక్షన్‌కు అప్లై చేయమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. వారి ఆదేశముల ప్రకారం ప్రతి బి.ఎల్.ఓలు, కలర్ ఓటరు లిస్టు నందు ఐడెంటిఫై చేసిన ఎర్రర్‌లు మొత్తం 37,633ను గుర్తించారు. వాటిలో బూత్ లెవెల్ అధికారులు ఇప్పటి వరకు 3,570 ఫారం -8 కరెక్షన్ కొరకు క్లెయిమ్‌లను రైజ్ చేసి యున్నారు. మిగిలిన వాటిని కూడా క్లెయిమ్‌లను రైస్ చేయమని బూత్ లెవెల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమా వేశంలో చీమకుర్తి తహాశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, సంతనూతలపాడు తహాశీల్దార్ యస్.యల్. నారాయణరెడ్డి, మద్దిపాడు ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్, నాగులుప్పలపాడు డిప్యూటీ తహసీల్దారు, ఎలక్షన్ ఉపతహసీల్దారు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టీడీపీ ప్రతినిధి ముప్పురి చలమయ్య, ఏ.శేషయ్య, పి.శ్రీనివాసరెడ్డి, గొల్లపూడి రాఘవరావు, ఆర్.సుబ్బారావు, బీజేపీ ప్రతినిధి బి.కళ్యాణ్ రెడ్డి, జెఎస్‌పి పార్టీ ప్రతినిధి యం.సురేష్, సిపిఐ(యం) పార్టీ ప్రతినిధి పి.ఆంజనేయులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్, కమిషనర్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు తహసీల్దార్ పిన్నిక మధుసూదన్‌రావు, నగర కమిషనర్ వెంకటేశ్వరావును ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం దుశ్యాలువాతో సత్కరించారు. కార్యక్రమలో కార్యా లయ కార్యదర్శి పాలెపు వెంకటేశ్వరశర్మ, ప్రముఖ పురోహిత బ్రహ్మ కందేపు సుబ్రహ్మణ్యాచార్యులు, చింతలపూడి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# మై టీడీపీ యాప్‌పై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అమరావతి గ్రౌండ్‌లో మై టీడీపీ యాప్‌పై పోస్టర్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మై టీడీపి యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలను సులభంగా తెలియజేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు అచ్చల రవి, క్లస్టర్ ఇంచార్జీలు బుల్లా బాల బాబు, షేక్ రహ్మాన్, ఒంగోలు పార్లమెంట్ సహాయక కార్యదర్శి షేక్ షరీఫ్, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ జంషీర్ అహమద్, టౌన్ మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, పెన్నా వెంకటేశ్వర్లు, రోషన్ సంధాని, నీలిశెట్టి అంజినాయుడు, వార్డు అధ్యక్షులు, తెలుగుమహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజ్జలను కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైసీపీ రిజినల్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డిని బుధవారం తాడేపల్లి లోని ఆయన కార్యాలయంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నం పార్లమెంట్, కనిగిరి నియోజకవర్గంలోని వైసీపీ పార్టీ పని తీరు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

# విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిల కోసం 27న 'చలో విజయవాడ' జయప్రదం చేయండి

ఒంగోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న విద్యార్థులకు చెల్లించాల్సిన 6,400 కోట్ల రూపాయల ఫీజు బకాయిల్ని విడుదల చేయకపోవటం దుర్మార్గమని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం పేద విద్యార్థుల స్కాలర్షిప్లకు పెను శాపంగా ఉన్న జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 27న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ బుధవారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర నాయకులు చొప్పర సిసింద్రీ బాబు, జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్యామ్, ఒంగోలు నగర అధ్యక్షులు వి.కోటి, నగర నాయకులు లోకేష్, రాజు, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ధైర్యంగా ఉండండి

### క్షతగాత్రులను పరామర్శించిన సుచిత్ర వీరయ్య చౌదరి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చేకూరపాడు, మద్దిరాలపాడు గ్రామాల మధ్య లో జరిగిన పొగాకు కూలీల రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు ఒంగోలులోని వెంకటరమణ హాస్పిటల్‌లోచికిత్స పొందుతున్నారు. బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుచిత్ర వీరయ్యచౌదరి వారి పరామర్శించారు. ఈ సందర్భంగా సుచిత్ర క్షతగాత్రులను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి గురించి హాస్పటల్లో అందుతున్న వైద్య సేవలను గురించి స్వయంగా వారితో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యల పరిష్కారానికై ఉద్యమానికి సిద్ధం కావాలి: శ్రీరాం శ్రీను




ఒంగోలు, మేజర్‌న్యూస్ :విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్‌ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటీయూసీ నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.బుధవారం నగరంలోని మల్లయ్య లింగం భవన్లో ఏఐటియుసి ఆధ్వర్యంలో బాషా అధ్యక్ష తన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్ నాయకులతో కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసిరీడర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర నాయకులు శివా రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ల దోపిడీ ఆపాలని, ఏ స్ట్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సబ్‌స్టేషన్లలో అర్హతలను బట్టి షిఫ్ట్ ఆపరేటర్లుగా వాచ్మెన్‌గా ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బప్పరాజు నారాయణ, సౌజిత్, సిద్దయ్య, రవి, నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పని చేసే వారిని ఎన్నుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11వ వార్డు దేవాంగ నగర్ నందు వార్డు కమిటీ ఎంపిక సమావేశం కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైసీపి పార్టీ బలోపేతం కోసం వార్డు కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసే వారిని ఎన్నుకోవాలని చెప్పారు. టిడిపి ప్రజా వ్యతిరేఖ విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖరాంజీ బాషా, షేక్ మౌలాలి, పీరా హుసేన్, మస్తాన్, తలమాల మస్తాన్, వెండి ఖాసీం, సున్ను మహబూబాషా తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహనా సదస్సు



సూర్య ప్రతినిధి, బాపట్ల : బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులకు డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పోలీసు అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల క్రైమ్, బాపట్ల ఇన్చార్జ్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ హాజరయ్యారు. ఈగల్ సెల్ ఐజిపి ఆకే రవి కృష్ణ, ఆదేశాల మేరకు జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ, నేటితరం యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై విద్యార్థి దశలోనే తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పొరపాటున కూడా వాటి జోలికి వెళ్ళకూడదని సూచించారు. గంజాయి వంటి డ్రగ్స్ వ్యసనాలు విద్యార్థుల మేధోశక్తిని తగ్గించి, వారు చేరుకోవాల్సిన ఉన్నత లక్ష్యాల నుండి పక్కదారి పట్టిస్తాయని, తద్వారా బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల రవాణా, వాడకాన్ని అరికట్టడంలో విద్యార్థుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నా లేదా సేవిస్తున్నా తక్షణమే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐ.హరిత, ఈగల్ టీం సభ్యులు, కళాశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనిపించిన నెలవంక.. రంజాన్ మాసం ప్రారంభం

- నేటి రాత్రి నుంచి తరావీహ్ నమాజ్
- రేపు తెల్లవారుజాము నుంచి ఉపవాసాలు
- ముస్తాబైన మసీదులు



రేపల్లె, మేజర్‌న్యూస్: ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. బుధవారం నెలవంక కనిపించగా, గురువారం నుంచి ఉపవాసాలు ప్రారంభంకానున్నాయి. నెలరోజుల అనంతరం షవ్వాల్ నెలవంక కనిపిస్తే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ఈ మాసంలోనే దివ్య ఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం. ఖురాన్‌లోని 30 అధ్యయాలు ఈ మాసంలోనే పూర్తి చేస్తారు. దీనినే తరావీహ్ నమాజ్ అంటారు. తరా వీహ్ నమాజ్ కోసం మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**నెలరోజులపాటు ఉపవాస దీక్షలు...**

రంజాన్ మాసంలో ముస్లింలు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారు. దైనిక పనులు చేస్తూ కఠోర ఉపవాసం (రోజా) చేస్తూ అల్లాహ్ ను స్మరిస్తారు. నిరుపేదలు పడే ఆకలి బాధ ఎలా ఉంటుందో ఉపవాసాల మూలంగా అనుభవంలోకి వస్తుంది. ఉపవాసం అంటే కేవలం నీరు, ఆహారం తీసుకోవడమే కాదు. అన్ని రకాల చెడు కార్యాలు, అన్యాయం, అధర్మం, కామ కోరిక లు మనసులోకి రానివ్వకుండా పాపక్రియల నుంచి దూరంగా ఉంటూ అల్లాహ్ స్మరణ చేస్తూ తనకు తాను అంతర్గతంగా ఆత్మ ప్రక్షాళన చేసుకోవడం.

**రంజాన్ దీక్ష ప్రాముఖ్యత**

రంజాన్ ఉపవాస దీక్షలో సహరీ, ఇఫ్తార్ ముఖ్యమైనవి. తెల్లవారుజామునే నిర్దేశిత సమయంలో అన్న పానీయాలు తీసుకోవాలి. దీనినే సహరీ అంటారు. ప్రతి రోజు కొన్ని నిమిషాల తేడా తో సూర్యాస్తమయం లో ఉపవాస దీక్ష విరమిం చడమే ఇఫ్తార్. తెల్లవారుజామున ఉపవాస దీక్షా సమయం ప్రారంభమైన నాటి నుంచి సాయంత్రం వరకు ఎలాంటి ఆహార పానీయాలు తీసుకోరాదు. నోటిలో ఊరే లాలాజలం కూడా మిం గ ఓకుండా ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష పాటి స్తారు. సాయ ంత్రం వేళ మగ్రిబ్ నమాజ్ కు ముం దు ఇఫ్తార్ ను ఖర్జూర, ఇతరత్రా ఫలాలతో విరమిస్తారు.

**ఉపవాసాలు ఇలా..**

రంజాన్ మాసాన్ని మూడు భాగాలుగా వర్గీకరిస్తారు. మొదటి పది రోజులు దైవ కారుణ్యానికి ప్రతీక. తర్వాత పది రోజులు క్షమాభిక్షకు ప్రతీక. చివరి పది రోజులు నరకం నుంచి విముక్తికి ఉపకరిస్తాయని అభివర్ణించారు.

## 21 లోపు దరఖాస్తు చేసుకోవాలి

పొదిలి, మేజర్‌న్యూస్: సర్కిల్ పరిధిలోని పొదిలి మండలం కుంచేపల్లి పంచాయతీ, తర్లుబాడు పంచాయతీ లలో రెండు మద్యం దుకాణాల ఏర్పాటుకు ఈనెల 21లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సిఐ టి.అరుణ కుమారి తెలిపారు. ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 30,2026 వరకు కూడా దుకాణాలు నిర్వహించుకోవడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 21 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు చెల్లించాలన్నారు. దరఖాస్తు ఫీజు తిరిగి చెల్లించబడదని తెలిపారు. ఈ నెల 23న ఒంగోలులోని ప్రకాశం భవనంలో లాటరీ తీసి దుకాణాలు కేటాయిస్తారని తెలిపారు.

## విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు ఎమ్మెల్యే భూమి పూజ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల విద్యుత్ శాఖ జయంతిపేట డి1 సెక్షన్ పరిధిలో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణంకు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందడంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాన్ తామస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముస్లింలకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు



బాపట్ల మేజర్ న్యూస్: పవిత్రమైన రంజాన్ నెలలో ప్రతి ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో భక్తి, శ్రద్ధలతో సూర్యోదయానికి ముందు నుంచీ సాయంత్రం సూర్యాస్తమయం వరకు కటిక ఉపవాసం పాటిస్తూ ఆ అల్లా కరుణకు పాత్రులవుతున్నారు. కనీసం మంచినీళ్లు కూడా ముట్టుకోకుండా ఆచరించే ఈ ఉపవాస దీక్షలు మనకు సహనం, దానం, పరస్పర ప్రేమ, కరుణ వంటి విలువలను గుర్తుచేస్తాయి.ఈ పవిత్ర ఉపవాస దీక్షలు ఆ అల్లా ఆశీస్సులతో మీ అందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆనందం నింపాలని, మీ కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొని ఈ పండుగ వాతావరణాన్ని ఆనందంగా జరుపుకోవాలని వెన్నుకోట సురేష్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మనసార అల్లాను ప్రార్థించారు.

# పార్లమెంట్ అనుబంధ సంఘాలపై టిడిపి కసరత్తు



పర్చూరు మేజర్ న్యూస్: పార్లమెంట్ అనుబంధ సంఘాల నియామకాలపై తెలుగుదేశం పార్టీ కసరత్తు ప్రారంభించింది. బుధవారం మంగళగిరిలోని కేంద్ర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ చిరంజీవి,ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నక్క ఆనంద్ బాబు , బిఎన్ విజయ్ కుమార్ , నరేంద్ర వర్మ , ఎం ఎం కొండయ్య, బాపట్ల పార్లమెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సలగల రాజశేఖర్ బాబు, నక్కల రాఘవ లు సమావేశమై విస్తృతంగా చర్చించారు. అలాగే మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమారులతో ఫోన్లో మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అనుభవం, సామర్థ్యం, ప్రాంతీయ సమతుల్యతతో పాటు సామాజిక సమీకరణను పరిగణనలోకి తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు. పార్టీ వ్యవస్థాపక సిద్ధాంతాలకు అనుగు ణంగా సామాజిక న్యాయం పాటిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పా టు మహిళలకు కూడా తగిన ప్రాధా న్యం కల్పించాలనే అంశంపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఈనెల 22 న తుది జాబితాపై అందిం చేలా చర్యలు తీసుకోవాలని జోన్ ఇంచార్జ్ ఎమ్మెల్సీ చిరంజీవి పేర్కొన్నారు.



## బాల్య వివాహాలపై తల్లులు అవగాహన కలిగి ఉండాలి

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాల్య వివాహాల వల్ల జరిగే అర్థం పై తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని ఏ లక్ష్మీదేవి తెలిపారు.బుధవారం మోదుకూరు 4 అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి ఆధ్వ ర్యంలో బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ బాల్య వివాహ రహిత ఆరోగ్యప్రదేశ్ గా ఆవిష్కృతం కావాల ని అన్నారు.బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు ప్రజలు అందరూ భాగస్వాములు కావాల న్నారు.బాల్య వివాహాలు యుక్త భారత్ కార్యక్రమం పై వందరోజుల ప్రచార కార్యక్రమాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అన్నారు. కిశోర బాలికలపై అంగన్వాడి కార్యకర్త దృష్టి సారించాలని మహిళా పోలీస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలు జరపటం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో మోదుగురు సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి,తల్లులు పాల్గొన్నారు.

## మై టిడిపిలో వెలిగండ్ల మండలం రెండో స్థానం




వెలిగండ్ల, మేజర్న్యూస్: జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అడుగు జాడలల్లో నడుస్తూ ఆయన ఆదేశాల మేరకు 'మై టిడిపి' యాప్లో యాక్టివ్ పనిచేస్తూ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా పార్టీ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేస్తూ ప్రస్తుతం మన నియోజకవర్గంలో మై టీడీపీ యాప్లో 2వ స్థానంలో ఉన్నారు. ఇంకా మొదటి స్థానంలో ఉండాలని ప్రోత్సహిస్తూ పార్టీ కార్యక్రమాలు, సంక్షేమం కార్యక్రమాలు ప్రజలకు ఇంకా చేరవేయాలని కోరుకుంటూ పాపబత్తుని నాగరాజుని మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక బాల కోటయ్య, టీడీపీ నాయకులు సందడి మాష్టాన్ రెడ్డి, ఎరువ చెంచీరెడ్డి, గన్నవరం గ్రామ పార్టీ అధ్యక్షులు రావి గురుస్వామి,ఐటీడీపి నియోజకవర్గ అధ్యక్షులు నల్లబోతుల నాగరాజు, గోకులం గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు రెడ్డి, ఐ టీడీపీ నాయకులు నాయుడు, మోహన్ రెడ్డి, సాగర్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఫారం బజారులో రెండు సిసి రోడ్లు మంజూరు చేసినఎర్రగొ ండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కు కూటమి ప్రభుత్వానికిఆ ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా ఎదుగుతుందనే విశ్వాసం ఉందని జనసేన పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మోహన మురళి ఆకాంక్షించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలకు నిధులు ఇవ్వకపోగా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా తీసుకుం దన్నా రు. వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారినప్పటికీ సీఎం చంద్రబాబు వరద బాధితులకు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని సహాయం అందించారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం, ఇంటింటికి కుళాయి ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామ్శెట్టి కృష్ణ, డి చెన్నారెడ్డి, షేక్ మస్తాన్ వలి, కందుల కాశిరెడ్డి, చలమారెడ్డి, దూదేకుల తుమ్మల్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుని నియామకం

గిద్దలూరు, మేజర్న్యూస్: బీజేపీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షు లు సెగ్గం శ్రీనివాసులు, జిల్లా ఓబిసి అధ్యక్షులు దండు శ్రీనివాసులు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు గా జనార్ధన్ను నియామకం చేయగా ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరి చేతుల మీదుగా నియామక పత్రము అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనే యులు, సీనియర్ నాయకులు కె.చంద్ర మోహన్, మునగ నూరి రామకృష్ణ, పట్టణ మాజీ బిజెవైఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ పార్టీ విస్తరణలో ఓబిసి మోర్చా నూతన అధ్యక్షులు జనార్దన్ పార్టీ విస్తరణకు మరింత కృషి చేయాలని నూతన ఓబిసి అధ్యక్షులుకు శు భాకాంక్షలు తెలియచేశారు.

## సాయిబాబా కుటుంబానికి వైసిపి ఆర్థిక సాయం



మార్టూరు, మేజర్న్యూస్ : ప్రమాదంలో మృతి చెందిన పార్టీ నాయకుడు కుటుంబానికి పర్చూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గాదె మధుసూదన్ రెడ్డి పార్టీ నాయకుల ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని బొబ్బేపల్లి గ్రామా నికి చెందిన గొళ్ళమూడి సాయిబాబా హైదరా బాదులో లింగంపల్లి రైల్వే స్టేషన్లో ప్రమాద వశాత్తు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గం ఇంచార్జ్ గాదె మధు సూదన రెడ్డి మృతుని కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ మండల కన్వీనర్ జంపని వీరయ్య చౌదరి ద్వారా మట్టి ఖర్చులకు గాను తక్షణ సాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండల పార్టీ నాయకులు సాయిబాబా మృతదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో ఎస్.టి.సెల్ నాయకులు మోషే నాయక్, ఎస్సీ సెల్ నాయకులు అట్లూరి సుకుందరావు, బబ్బేపల్లి గ్రామ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబాకు లక్ష తులసి దళార్చన



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం లో బాబా వారి విగ్రహ ప్రతిష్ట జరిపి 30వ ప్రతిష్ట వార్షికోత్సవం భాగంగా బుధవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక హారతులు సాయి నామ జపం నిర్వహించి బాబాకు లక్ష తులసి దళార్చన కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు నిర్వహి ంచారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం వచ్చిన భక్తులకు బాపట్ల సాయిబాబా సేవా సమితి వారు నిర్వహించారు. గురువారం సాయిబాబా కు కర్పూర హాతి ప్రత్యేక అభిషేకాలు అన్నసంతర్పణ సాయంత్రం సాయిబాబా నగరోఉత్సవం నిర్వహిం చుచున్నామని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.



## మున్నం నాగేశ్వరరావు రెడ్డి స్మృతి వనంలో ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల మండలం కొత్త వాడరేవు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మున్నం నాగేశ్వరరెడ్డి స్మృతి వనం ప్రారంభోత్సవం మరియు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరై, నాగేశ్వరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, కుక్కల శ్రీనివాసరెడ్డి, మున్నం ఏడుకొండలు రెడ్డి, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.




## పోయిన నగదు 10 నిమిషాల్లో అప్పగించిన పోలీసులు

చీరాల, మేజర్న్యూస్: చీరాల పట్టణంలో బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసుకుని వస్తుండగా ఒక వ్యక్తి నోట్ల కట్టను పోగొట్టుకున్న ఘటన జరిగింది. గడియార స్థంభం సెంటర్ సమీపంలో ఉన్న అభిరుచి రెస్టారెంట్లో పనిచేస్తున్న వ్యక్తి బ్యాంక్ నుంచి నగదు తీసుకుని వస్తుండగా దారి మధ్యలో రూ.20,000 నోట్ల కట్ట జారిపోయింది.బాధితుడు పోలీసులను ఆశ్రయించగా, సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో వన్టౌన్ పోలీసులు సీసీ ఫుటేజ్ పరిశీలించి, రవి షాపింగ్ మాల్ సమీపంలో డబ్బులు తీసుకెళ్లిన వ్యక్తిని గుర్తించి నగదు స్వాధీనం చేసుకున్నారు. పోయిన నగదును 10 నిమిషాల్లోనే బాధితుడికి అప్పగించారు.



## విద్యుత్తు సబ్స్టేషన్కు ఎమ్మెల్యే భూమి పూజ

చీరాల, మేజర్న్యూస్: చీరాల విద్యుత్ శాఖ జయంతిపేట డి1 సెక్షన్ పరిధిలో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కె.వి. సబ్స్టేషన్ నిర్మాణంకు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్స్టేషన్ నిర్మాణం పూర్తయితే ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందడంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాన్ తామస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నేత సుబ్రహ్మణ్యం రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల మండలం కొత్త వాడరేవు గ్రామానికి చెందిన పార్టీ బూత్ ఇన్ఛార్జ్ వారి సుబ్రహ్మణ్యం రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. సుబ్రహ్మణ్యం రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ప్రత్యక్ష పర్యటనలు ఆమె ప్రత్యేకత

**పొగాకు మహిళా రైతులతో కూర్చొని చర్చించిన జెసి కల్పనాకుమారి**

**చీమకుర్తి మండలం చంద్రపాడులో శనగ పంట తనిఖీ**

**పొగాకు రైతులతో కూర్చొని సాగు సమస్యలపై ఆరా**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

పట్టణాల్లోని కార్యాలయ గదులకే పరిమితం కాకుండా, నేరుగా గ్రామాల బాట పట్టి ప్రజల మధ్యకే చేరుకోవడం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పనితీరులో ప్రత్యేకతగా నిలుస్తోంది. రైతుల పొలాల్లోకే వెళ్లి, వారి మధ్య కూర్చొని సమస్యలు తెలుసుకోవడం ద్వారా పరిపాలన ప్రజలకు దగ్గరగా ఉండాలనే సంకల్పాన్ని ఆమె కార్యాచరణలో చూపుతున్నారు. సాధారణంగా అధికారుల పనితీరు కార్యాలయాలకే పరిమితం అవుతుందనే అభిప్రాయం ఉన్న నేపథ్యంలో జెసి కల్పనాకుమారి మాత్రం ఈ భావనకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ, ప్రభుత్వ పథకాల అమలును ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. గ్రామాలకు వెళ్లిన ప్రతిసారీ ఆమె ముందుగా రైతులతో మాట్లాడటానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. పంటల స్థితిగతులు, సాగులో ఎదురవుతున్న సమస్యలు, మార్కెట్ పరిస్థితులు వంటి అంశాలను స్వయంగా తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా మహిళా రైతులతో కలిసి కూర్చొని వారి అభిప్రాయాలు వినడం, సమస్యలను శ్రద్ధగా నమోదు చేసుకోవడం ఆమె శైలిలో ప్రత్యేకతను చాటుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-క్రాప్ నమోదు, పంటల సబ్సిడీలు, ఇన్సూరెన్స్, మద్దతు ధరలు వంటి అంశాలు కాగితాలపై కాకుండా భూమిపై ఎలా అమలవుతున్నాయో పరిశీలించడం ద్వారా



పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తూ సరిదిద్దే చర్యలు చేపడుతున్నారు. ప్రజల మధ్యే ఉండి పరిపాలనను అందించాలనే దృక్పథంతో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి చేస్తున్న క్షేత్ర పర్యటనలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. అధికార వ్యవస్థ ప్రజలకు చేరువ కావాలంటే ఇలాంటి ప్రత్యక్ష పర్యటనలే మార్గమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

చీమకుర్తి మండలం చంద్రపాడు గ్రామంలో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ-క్రాప్ సూపర్వైజరీ చెక్‌లో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నమోదైన శనగ పంట వివరాలను ఆమె పరిశీలించి, భూమి స్థాయిలో ఉన్న పంట పరిస్థితులతో సరిపోల్చారు. పంట విస్తీర్ణం, పంట దశ, రైతుల వివరాలు, నమోదైన డేటా కచ్చితత్వం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎలాంటి తేడాలు లేకుండా వాస్తవ పరిస్థితుల ఆధారంగానే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు అందే పథకాలు, ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీలు తదితర ప్రయోజనాలు ఈ-క్రాప్ నమోదుపైనే ఆధారపడుతున్నందున కచ్చితత్వం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న పొగాకు రైతులతో సమావేశమై సాగులో ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. మార్కెట్ ధరలు, ఎరువుల లభ్యత, వర్షాభావం, నీటి సదుపాయం వంటి సమస్యలను రైతులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యలను సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ బాబు, స్థానిక వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ అనుబంధ సంఘాలపై కసరత్తు

**కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు భేటీ**

**మంత్రులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యేలు**

**అన్ని వర్గాలకు సామాజిక న్యాయం**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

పార్లమెంట్ అనుబంధ సంఘాల నియామకాలపై తెలుగుదేశం పార్టీ కసరత్తు ప్రారంభించింది. బుధవారం మంగళగిరిలోని కేంద్ర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ చిరంజీవి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నక్క ఆనంద్ బాబు , బిఎన్ విజయ్‌కుమార్, నరేంద్ర వర్మ, ఎంఎంకొండయ్య, బాపట్ల పార్లమెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సలగల రాజశేఖర్‌బాబు, నక్కల రాఘవలు సమావేశమై విస్తృతంగా చర్చించారు. అలాగే మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమారులతో ఫోన్లో మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అనుభవం, సామర్థ్యం, ప్రాంతీయ సమతుల్యతతో పాటు సామాజిక సమీకరణను పరిగణనలోకి తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు. పార్టీ వ్యవస్థాపక సిద్ధాంతాలకు అనుగుణంగా సామాజిక న్యాయం పాటిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు మహిళలకు కూడా తగిన ప్రాధాన్యం కల్పించాలనే అంశంపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఈనెల 22న తుది జాబితాపై అందించేలా చర్యలు తీసుకోవాలని జోన్ ఇంచార్జ్ ఎమ్మెల్సీ చిరంజీవి పేర్కొన్నారు.

## బాపట్ల జిల్లా రైతులకు ఊరట

**రైతు ప్రభుత్వమని మరోసారి నిరూపితమైంది**

**శనగలకు క్వింటాకు రూ.5,875 కనీస మద్దతు ధర**

**శనగలు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ప్రభుత్వం ఆదేశం**



పర్చూరు, మేజర్‌న్యూస్: బర్లీ పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగల సాగు చేసిన బాపట్ల జిల్లా రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో ఆందోళన చెందిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. క్వింటాకు రూ. 5,875 ధరను నిర్ణయిస్తూ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల ద్వారా శనగలు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

### సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన ఎమ్మెల్యే

నల్లబర్లీ పొగాకు నిషేధం నేపథ్యంలో అత్యధికంగా రైతులు శనగ సాగు చేశారని, దిగుబడుల సమయంలో ధరలు పడిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల పరిస్థితిని వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం వెంటనే కొనుగోలు నిర్ణయం తీసుకోవడం విశేషం.

### రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు

ప్రభుత్వ నిర్ణయం మేరకు త్వరలోనే రైతు సేవా కేంద్రాల ద్వారా శనగల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించి రైతులకు నేరుగా చెల్లింపులు జరపనున్నారు. దీంతో మధ్యవర్తుల ఆధారాన్ని తగ్గించి రైతులకు న్యాయమైన ధర లభించనుంది. పొగాకు రైతులకు ఆదరణ అదే దిశలో శనగ రైతులకు మద్దతు గతంలో పొగాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో కూడా ప్రభుత్వం ఆదుకున్న సంగతి తెలిసిందే. అదే విధంగా ఇప్పుడు బర్లీ పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగలు సాగు చేసిన రైతులకు కూడా భరోసా కల్పించడం ద్వారా ప్రభుత్వం రైతు పక్షపాతి అనే విషయాన్ని మరోసారి నిరూపించుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతాంగం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉమెన్స్ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ టీం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినిలకు డ్రగ్స్, సైబర్ క్రైమ్,గంజాయి లాంటి మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల క్రైమ్ డిఎస్పి, బాపట్ల ఇన్చార్జి డిఎస్పి జగదీష్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ .. నేటితరం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై విద్యార్థి దశలోనే వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని



అటువంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. చిన్న వయస్సులోనే మాదకద్రవయ్యలపై అవగాహన కలిగి వాటికీ దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి వంటి తుసుకుంటే మీ జీవితాలపై ప్రభావం చూపుతుంది అ తరువాత మీ జీవితం నాశనం అవుతుంది. ఈ మత్తు పదార్థాలు సేవించడం వలన విద్యార్థి దశలోనే మత్తుకు బానిసై మీరు చేరుకోవలసిన లక్ష్యం చేజారిపోతుందని మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ గంజాయి సేవిస్తే 1972 కి కాల్ చేయాలనీ మీ వివరాలు గొప్యంగా ఉంచుతామని విద్యార్థినీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐ హరిత, ఈగల్ టీం, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేటి నుంచి రంజాన్ నెల

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం అయిందని రేపల్లె నియోజకవర్గం గవర్నమెంట్ హాజీ ఖాజీ సయ్యద్ తయ్యాబ్ అహ్మద్ తెలిపారు. రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం అయ్యింది. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. రంజాన్ మాసం ప్రారంభం అయ్యిందంటే చాలు ముస్లింలందరూ ఉపవాస దీక్షలను ప్రారంభిస్తారు. ఫార్సీలో ఉపవాసాన్ని రోజా అని అంటారు. ఈ ఏడాది పవిత్ర మాసం ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం ఉదయం సెహ్రీతో ప్రారంభమవుతుంది. సాయంత్రం ఇఫ్తార్ తో ఉపవాసాన్ని విరమిస్తారు. ప్రతి వ్యక్తిలో ఉన్న అజ్ఞానం తొలగించుకుని జ్ఞానం అనే వెలుగులోకి వెళ్లడం. రంజాన్ నెల ప్రత్యేకతల గురించి వివరించారు. నియోజకవర్గ సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు. సయ్యద్ సుహేబ్, సయ్యద్ హన్ఫి జా హెద్ హాఫిజ్, ఆలీమ్‌లు పాల్గొన్నారు.

## యూత్ ఫెస్టివల్‌లో రన్నర్స్‌గా సెయింట్ ఆన్స్ వాలీబాల్ జట్టు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీ రింగ్ అండ్ టెక్నాలజి వాలీబాల్ జట్టు విశిష్ట ప్రతిభ కనబరిచింది. విజ్ఞాన్ యూనివర్సిటి, వడ్లమూడిలో నిర్వహిం చిన జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్ 'విజ్ఞాన్ మీవిఏ ఉత్సవ్ 2026"లో జరిగిన వాలీబాల్ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచింది. దేశవ్యాప్తంగా 46 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో సెయింట్ ఆన్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరింది. ఎస్.ఆర్.యన్ జట్టుతో జరిగిన తుది పోటీలో సమర్థంగా ఆడి రన్నర్స్‌గా నిలిచి నగదు బహుమతి అందుకు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్‌బాబు తెలిపారు. జట్టులో ఆర్.రమణ, జి.వి.ఆర్.తేజారెడ్డి, కె. ఆంద్రూస్, జి.మైకేల్, కె.డాని, కె.సాయి కుమార్, యం. రేవంత్ వెంకట మణికుమార్‌లు పాల్గొన్నట్లు



వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాసరావు వెల్లడించారు. ఇదే ఉత్సవంలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో షాహిద్, అభిరామ్‌లు బంగారు పతకాలు సాధించగా, అభిరామ్ రజత పతకాన్ని కూడా అందుకున్నాడు.ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి, డైరెక్టర్ (అక్రిడిటేషన్స్) డాక్టర్ సి. సుబ్బారావు, డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) వనమా దొర నాగ సాయినాద్, విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జట్లను అభినందించారు.

# పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించడం లక్ష్యం: డిప్యూటీ డిఇఓ

అద్దంకి మేజర్‌న్యూస్: పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యాశాఖ పని చేస్తుందని చీరాల డిప్యూటీ డీఈవో డీ గంగాధరరావు అన్నారు. పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం ఉదయం తనిఖీ చేశారు. మొత్తం 50మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధపడగా తొమ్మిది మంది గైర్హాజరు కావటాన్ని ఆయన ప్రశ్నించారు. అనంతరం తరగతి గదిలో ఉన్న పదోతరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతి రోజూ పదో తరగతి విద్యార్థుల హాజరు పరిశీలించాలన్న ఆదేశాలను అమలు చేస్తున్నామన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు రెసిడెన్షియల్ తరహాలో



30 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**చీరాల డివిజన్ పరిధిలో 41 కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు..**

చీరాల డివిజన్ పరిధిలో మొత్తం 41 కేంద్రాల ద్వారా పదోతరగతి పరీక్షలు జరుగుతున్నాయని డిప్యూటీ డిఇఓ వెల్లడించారు. ఆయా కేంద్రాల ద్వారా మొత్తం 8709 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 14 కేంద్రాల ద్వారా 3008 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 'సీ' కేంద్రాలుగా ఉన్న రావినూతల, వైదన, ఏల్చూరు, మార్టూరు మండలం వలపర్లలో నిఘా కెమరాలు బిగిస్తున్నట్లు చెప్పారు. అలాగే బొమ్మనంపాడు విద్యార్థులు ముప్పవరం, ధర్మవరం విద్యార్థులు వలపర్ల, ధేనువకొండ విద్యార్థులు మేదరమెట్ల, మైలవరం, చక్రాయపాలెం విద్యార్థులు వైదన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తారన్నారు.



## ధర్మరక్షణకు శివాజీ స్ఫూర్తి తో పాటుపడాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ తెలియజేశారు. 1630 ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్ర పూణే సమీపంలో ఉన్న శివనేరి కోటలో షాజీ బోంస్లే,జిజియాభాయి దంపతులకు జన్మించిన శివాజీ తల్లి రామాయణ మహాభారత గాథలు వింటూ తిరిగి ధైర్య సాహసాలు హిందూ ధర్మం 16 సంవత్సరాల వయసులోనే రాయఘడ్ కోటను జయించి సుమారు 300 పైన కోటలు జయించి చత్రపతి శివాజీ గా పట్టాభిషిక్తుడయ్యాడన్నారు. హిందూ ధర్మ రక్షకుడుగా పేరొందిన శివాజీ జయంతిని ప్రతి ఒక్క హిందువు జరుపుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా ప్రముఖ్ బూర్లె అరుణకుమారి, కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,కొత్త నాగ వెంకట రవితేజ,ధర్మ ప్రచారక్ లు జంజనం హేమశంకరరావు,చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఈనారి విధానం ద్వారా జీవనోపాధి కల్పించండి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈనారి విధానము ద్వారా గ్రూపులోఉన్న ప్రతి సభ్యురాలు అవసరాన్ని గుర్తించి వారికి కావలసిన జీవనోపాధిని ఎంపిక చేయటంలో ఈనారి ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రాజెక్టు డైరెక్టర్ బి. సింగయ్య అన్నారు. బుధవారం చినగంజాం వెలుగు కార్యాలయంలో ఈనారీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజ ెక్టు డైరెక్టర్ హాజరయ్యారు. సర్వే చేసే ప్రతి ఈనారికి 100 కుటుంబాలను ఇవ్వడంజరిగిందని, ఈ వంద కుటుంబాలుఉన్న ఈనారి,వారికి కావలసిన జీవనోపాధిని కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ఒక ఫ్యామిలీ ఒక జీవనోపాధి అనే ముఖ్యమంత్రి లక్ష్యం ఈనారీల ద్వారా నెరవేరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం రవీంద్ర, ఏపీఎం సుబ్బారావు, సీసీలు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగులను నివారించండి

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అమర్తలూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు మండల అధ్యక్షులు రాపర్ల నరేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి మాట్లాడుతూ సంవత్సరమునకు రెండు పర్యాయములు ఒకటవ సంవత్సరము నుండి 19 సంవత్సరంల మధ్య వయస్సుల పిల్లలం దరికీ ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగిం చడంజరుగుతుందన్నారు. నులిపురుగుల వలన రక్తహీనత , అజీర్ణం వంటి వ్యాధులు వస్తాయన్నారు. ఈకార్యక్రమంనకు మండల తహసిల్దార్ కె.నెహ్రూబాబు మాట్లాడుతూ విద్యా ర్థులు భోజ



నానికి ముందు మలవిసర్జన తరు వాత చేతులను సబ్బుతో శుభ్రపరుచుకోవా లన్నారు. వైద్యాధికారి డాక్టర్ ఆకురాతి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నిరీక్షణ రావు, ఆరోగ్య విస్తరణాధికారి కొల్లి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చేబ్రోలు ధనుంజయ,పర్యవేక్షకులు పుట్టగుంట శ్రీనివాసరావు,హెల్త్ అసిస్టెంట్ మేకా శంకరప్రసాద్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .



## పాఠశాలలో ఏక్ భారత్..శ్రేష్ట భారత్ కార్యక్రమం

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని పీఎం శ్రీ జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమములో భాగముగా భరతదేశములోని వివిధ రాష్ట్రాలు అయిన పంజాబ్,కేరళ, తమిళనాడు,మహారాష్ట్ర లకు సంబంధించిన వస్త్రాధారణ, రాష్ట్ర పక్షులు,జంతువులు, భాషలు,పువ్వులు మొదలైన వాటి గురుంచి విద్యార్థులు వివరించారు. ఎన్ని భాషలున్నా,ఎన్ని రాష్ట్రములు వున్నా మనందరము ముందు భారతీయులము అని నినదించారు. సర్వశిక్ష అభియాన్ వారి ఆదేశాములకు అనుగుణముగా పీఎంశ్రీ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమము ను ఘనముగా నిర్వహించాము. ఈ కార్యక్రమము లో మధుమయి, భాగ్యమ్మ,దుర్గాదేవి, శాంతిశ్రీ,సత్యవతి, ప్రధానోపాధ్యాయులుకె బదరి నారాయణ,ఎస్ఎంసిఛైర్మన్ విజయబాబు,పాల్గొన్నారు.

## సింగరకొండ వార్షిక తిరునాళ్లు విజయవంతం చేయాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ 71వ వార్షిక తిరుణాళ్లను విజయవంతం చేయాలని అద్దంకి ఆర్డీవో కే లక్ష్మీప్రసన్న అన్నారు. తిరుణాళ్ల సమన్వయకమిటీ సమావేశానికి ఆర్డీవో అధ్యక్షత బుధవారం జరిగింది. ఈనెల 28, మార్చి, 1, 2 తేదీల్లో జరిగే వార్షిక తిరుణాళ్లలో



అన్నిప్రభుత్వశాఖల అధికారులు హాజరు కావాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతం చేయాలన్నారు. గత ఏడాది మే 19వ తేదీన మహాకుంభాభిషేకం అనంతరం జరుగుతున్న తొలి వార్షిక తిరుణాళ్లను అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు. రెవిన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యుఎస్, మండల పరిషత్, ఎక్సైజ్, వైద్య, అగ్నిమాపక తదితర ప్రభుత్వ శాఖల అధికారులు తాము చేసే పనుల గురించి వివరించారు. క్యూలైన్లో భక్తులకు మంచినీరు, మజ్జిగ, చంటి పిల్లలకు పాలు అందించనున్నట్లు సహాయ కమిషనర్ తిమ్మానాయుడు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామివార్ల దేవస్థానం చైర్మన్లు చుండూరి మురళీసుధాకర్రావు, గుంజి శ్రీనివాస్, తహసీల్దార్ జీ శ్రీచరణ్, ఎంపీడీవో వరూధిని, విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు, సిఐ సుబ్బరాజు, ఆర్టీసీ డిఎం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## బిల్డింగులు యజమానులకు నష్టపరిహారం అందించాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఓల్డ్ టౌన్ నుంచి గంగడిపాలెం వరకు నూతన రోడ్డు విస్తరణలో భాగంగా గృహాలను స్థలాలను కోల్పోయిన వారికి 2022 సంవత్సరంలో నష్టపరిహారం అందిస్తామని నేటి వరకు అందించలేదని బిజెపి సోషల్ మీడియా బాపట్ల జిల్లా కన్వీనర్ మోర్ల కృష్ణ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం నష్టపోయిన వారికి నష్టపరిహారం అందించి ఆదుకుం టా మని నేటి వరకు కూడా నష్ట పరిహారం అందించకపోవడం వల్ల ఉన్న ఆస్తిని కోల్పోయి అప్పుల పాలు అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని అధికారులు ఇప్పటికైనా స్పందించి నష్టపరిహారం అందించాలని కోరారు బాధితులు పినపాల సత్యసాయి బాబు, లింగమూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సాధికారత న్యూస్‌లెటర్ ఆవిష్కరణ

చీరాల, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్సి) కార్యక్రమాల నివేదిక న్యూస్‌లెటర్‌ను బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన బుధవారం ఆమె చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిబిఆర్సి ఏరియా కో-ఆర్డినేటర్ వి. భగవాన్ దాస్ సంస్థ చేపడు తున్న కార్యక్రమాలు, అణగారిన వర్గాల సంక్షేమానికి సాధించిన ఫలితాలను వివరించారు. సమాజంలో న్యాయం, సంక్షేమం కోసం డిబిఆర్సి చేస్తున్న కృషి ప్రశంసనీయమని జాయింట్



కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిబిఆర్సి ప్రతినిధి శ్రీలత, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ప్రతినిధులు దేవరపల్లి డేవిడ్ రాజు, తిరువీధుల శ్రీను పాల్గొన్నారు.



## వీరేపల్లి గ్రామంలో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి డీ.విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పొలం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, అలా చేసుకున్న రైతులు మాత్రమే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ శాఖ ద్వారా అందించు అన్ని సబ్సిడీలు, పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్ పొందుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయిం చుకోవలసిన రైతులు పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, ఓటిపి వచ్చు ఫోన్ తీసుకొని మీ గ్రామంలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రైవేటుపాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: 2026-27విద్యా సంవత్సరంలో విద్యాహక్కుచట్ట ప్రకారం ప్రైవేటుపాఠశాలల్లో పేదలకు ఉచితసీట్లు25% రిజర్వు చేయబడ్డాయని చిన్నగంజాంమండలం విద్యాశాఖ అధికారి బొల్లిముంత అజయ్ బాబు తెలిపారు. ఒకటో తరగతి ప్రవేశాలలో చేరటానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. తప్పనిసరి విద్యను అందించడం, సామాజికచేరికలను ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశమనిఅని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సాధికారత సర్వేను వేగవంతం చేయాలి: తహసీల్దార్ సుశీల

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో జరుగుతున్నటువంటి సాధికార సర్వేలను వేగవంతంగా పూర్తి చేయాలని తహసిల్దార్ సుశీల తెలియజేశారు. బుధవారం



మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాలులో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బం దితో ప్రత్యేక సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటా సర్వే ను అన్ని వివరాలతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు జిల్లా కలెక్టర్ సర్వేల వేగవంతం గూర్చి గ్రామాలలో పర్యటిస్తున్నారని ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తున్నారు అన్నారు. సర్వే సిబ్బంది ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వేలను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో సుభాష్ చంద్రబోస్ సర్వే వివరాలను సిబ్బందికి వివరించారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## అసాంఘిక కార్యకలాపాలను నిశ్చితంగా గమనించాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: గ్రామాల్లో జరిగేటువంటి అసాంఘిక కార్యకలాపాలను నిచితంగా గమనించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఎస్సై జి శ్రీనివాసరావు తెలియజేశారు. బుధవారం సచివాలయ మహిళ పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అమ్మవారి కొలుపులు, జాతర లు వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయని ఇటువంటి తరుణంలో అసాంఘిక శక్తులు ప్రవేశించి కార్యక్రమాలను పక్కదారి పట్టించే రీతిలో పనిచేస్తుంటాయన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారితో చర్చించారు.




## పిసిపిఎన్‌డిటి నిబంధనలు పాటించాలి: ఆర్డీవో

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆర్డీవో ఛాంబర్‌లో పిసిపిఎన్‌డిటి సబ్‌డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, సబ్‌డిస్ట్రిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లు పిసిపిఎన్‌డిటి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లింగ నిర్ధారణ చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డాక్టర్ సిహెచ్ రత్న మన్మోహన్ (డీఐఓ), డాక్టర్ యాకోబ్, డాక్టర్ సుహాసిని, డాక్టర్ సునీత, డాక్టర్ బ్రహ్మం, సీఐ సుబ్బారావు, ఎన్‌జీఓ ప్రతినిధులు రాజ సువి సాల్మన్, సుభాషిని, డిప్యూటీ డెమో బి. మరియమ్మ, డిప్యూటీ హెచ్ఈ మాధవి పాల్గొన్నారు



## సముద్ర మొక్కలను పెంచడం ద్వారా జీవనోపాధి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: సముద్రపు మొక్కలనుపెంచేఅనువైన ప్రదేశం ఇక్కడఉందని, మొక్కలనుపెంచే మత్స్యకారులు ఇక్కడ ఉన్నారని దీని ద్వారా జీవనోపాధిని మత్స్యకారులకు కల్పించవచ్చని సి ఎఫ్ ఐ ఆర్ శాస్త్రవేత్త ఎల్. సతీష్ అన్నారు. బుధవారం పెదగంజాం పంచాయతీ పరిధిలోని ఏటిమొగ గ్రామంలో పెంచుతున్న సముద్రపు మొక్కలను ఆయన పరిశీలించారు. ఏటిమొగ చుట్టుపక్కల ఉన్న 200 కుటుంబాలకు దీని ద్వారా జీవనోపాధిని కల్పించాలని ఆయన సూచించారు. మొక్కల పెంపకంలో మత్స్యకారులకు శిక్షణ ఇచ్చి వారికి ఆర్థికపరమైన భరోసానిచ్చి వారియొక్క జీవన విధానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని వెలుగుప్రాజెక్టు డైరెక్టర్ బి.సింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుబ్బారావు పాల్గొన్నారు.



## పాపాయిపాలెంలో బాల్య వివాహాలపై అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేటపాలెం మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆశా కార్మికులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఉమామహేశ్వర్ ఐపీఎస్, డీఎంహెచ్ఓ ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. శక్తి టీమ్ మహిళా ఏఎస్ఐ శివకుమారి శక్తి యాప్ వినియోగంపై వివరించారు.

# ఉత్తమ సేవలకు రోటరీ పురస్కారాలు





బాపట్ల, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులను రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు మంగళవారం రాత్రి రోటరీ క్లబ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ సారథ్యంలో రోటరీ సేవా పురస్కారాలను 3150 రోటరీ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య చేతులు మీదుగా రోటరీ సేవా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఏ.వి.వి ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తున్న యడ్ల సత్యవతిని, బేతనీకాలనీ సచివాలయం నందు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న మేక సుబ్బారావును, దగ్గుమల్లీవారిపాలెం లో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న జీ వెంకటరమణను, పోస్టల్ అసిస్టెంట్ గా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న బత్తుల నాగేశ్వరరావును, ఉత్తమ పోస్ట్ ఉమెన్ గా అందరి మన్నలను పొందుతున్న జి నాగజ్యోతి లను దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించి, రోటరీ సేవా పురస్కారాలను అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కోశాధికారి కొత్త సుబ్బారావు, ఒకేషనల్ అవార్డ్స్ చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వరరావు, రోటరీ సీనియర్ సభ్యులు హరిబాబు, బూర్లే రామ సుబ్బారావు, రమేష్ బాబు, ఉపేంద్ర గుప్తా, జిట్టా శ్రీనివాసరావు, ఖాసిం, జెవి కృష్ణారావు, కొల్లా శ్రీనివాసరావు, తోట కృష్ణ, సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాలలో హైడ్రోపోనిక్స్‌పై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీ ఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో హైడ్రోపోనిక్స్ మట్టి లేని సాగు నేటి స్మార్ట్ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులు మీద శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభించినట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ = శారదా జయలక్ష్మి , ముఖ్య అతిథి గా హాజరయ్యారు. డీన్‌ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డాక్టర్ ఎ మనీ , డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ జి శివనారాయణ , అసోసియేడ్డీన్ అగ్రికల్చర్ కాలేజ్ బాపట్ల డాక్టర్ పి ప్రసన్న రాణి హాజరయ్యారు. 13 మంది క్రిషివిజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్తలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆర్ శారదా జయలక్ష్మి మాట్లాడుతూ ఈ హైడ్రోపోనిక్స్ మట్టి లేని సాగు వల్ల తక్కువ నీటి వినియోగంతో పంటను పండించుకోవచ్చు అందువల్ల రైతులు మంచి ఆదాయం పొందగలరు ఈ విధముగా యూనివర్సిటీలో కింది ఉన్నటువంటి 18 కాలేజీలు 33 రీసెర్చ్ స్టేషన్స్ లో ఇన్స్టాలేషన్ చేయవలసినదిగా సూచనలు జారీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి అసోసియేడ్డీన్ అగ్రికల్చర్ కాలేజ్ బాపట్ల డాక్టర్ పి ప్రసన్న రాణి, అసోసియేట్ డీన్ డాక్టర్ ఔ.ఔ స్మిత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎ కృపావతి, డాక్టర్ జి రవిబాబు, డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఎస్ విష్ణు వర్ధన్, డాక్టర్ ఎ లావణ్య, డాక్టర్ ఎన్ అశోక్ కుమార్ , డాక్టర్ డి విజయ్ కుమార్ డాక్టర్ ఏ అశోక్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## కుష్టు వ్యాధిగ్రస్తులకు మినిస్ట్రీస్ సేవలు అభినందనీయం

బాపట్ల, మేజర్‌న్యూస్: బేతనీ కాలనీలోని కుష్టి వ్యాధిగ్రస్తులకు తెనాలి పట్టణంలోని save The unsaved ministries డైరెక్టర్ అబ్రహం సేవలు అభినందనీయమని బాపట్ల జిల్లా లెప్రసీ, టీబీ, హెచ్ఐవి అధికారి డాక్టర్ సోమ్లా నాయక్ తెలిపారు. అబ్రహం ద్వారా కాలనీలోని 30 మంది కుష్టు రోగులకు ప్రతిరోజు ఉచితముగా మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేయటం చాలా మంచి కార్యక్రమం అన్నారు. అబ్రహం 50 మంది కుష్ఠ వ్యాధిగ్రస్తులకు బియ్యము కందిపప్పు నూనె వస్తువులు పంపిణీ చేయటం మంచి పరిణామశీ. అబ్రహం మాట్లాడుతూ మా సంస్థ ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులకు 2011 సంవత్సరం నుండి సహాయం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో DPM లు సుబ్బరాజు, ఏ మాణిక్ రావు, బ్రదర్ సురేష్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చేతులు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం




కొల్లూరు, మేజర్‌న్యూస్: పరిసరాలతో పాటు చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం బాగుంటుందని కొల్లూరు సెక్టార్ సూపర్వైజర్ రజనీ అన్నారు. బుధవారం బోద్దులురుపాడు అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలు ఈవెంట్ కార్యక్రమంను సూపర్వైజర్ రజనీ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు. ఈ సమావేశంలో రజనీ మాట్లాడుతూ అంటువ్యాధులు ముఖ్యంగా బ్యాక్టీరియా వైరస్ ప్రోటోజి సూక్ష్మ జీవుల వల్ల వ్యాపిస్తాయని ఇవి ఒకరి నుంచి మరొకరికి సంక్రమించకుండా ఉండాలంటే హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రోజు భోజనం చేయబోయే ముందు అలాగే మల మూత్ర విసర్జన తరువాత కచ్చితంగా అందరూ ఏడు దశ లలో చేతులు శుభ్రపరుచుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటామన్నారు. యుక్త భారత్ కార్యక్రమం పై వంద రోజులపాటు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో జరిగే బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న మన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరం అన్నారు. బాల్య వివాహాలపై అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రజని అంగన్వాడి కార్యకర్తలు నాగరాజ కుమారి, రాజ్యలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.



## పశువులల్లో వచ్చే పరాన్నజీవుల నిర్మూలనపై అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: పశువులల్లో వచ్చే పరాన్నజీవుల నిర్మూలనపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని దర్శి పశువైద్య అధికారి డా.యం.బసవయ్య ద్వారా కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పశువులలో పరాన్నజీవుల సమస్యలు ప్రధానంగా కలుషితమైన మేత, నీరు, అపరిశుభ్రమైన షెడ్లు లేదా పశువుల పాకలు ద్వారా వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. దీనివల్ల పశువులలో ఆకలి మందగించడం, రక్తహీనత, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. పశువులలో ముఖ్యంగా రెండు రకాలుగా పరాన్నజీవుల సమస్యలు వస్తాయని గుర్తుచేశారు. వీటి నివారణకు లేగ దూడ్లో అయితే పైపర్ జోన్ ద్రవనాన్ని త్రాపించాలి అన్నారు. పశు వైద్యుల సలహాల మేరకు ఉపయోగించుకోవాలన్నారు. అంతే కాకుండా క్రమంతప్పకుండా పశువైద్యుని సలహాతో మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా.టి. మానస, డా.టి.వేంకటేశ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ పోలీసులు పేద విద్యార్థినికి సాయం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థినికి వన్‌టౌన్ పోలీసులు ఆర్థిక సహాయం అందించారు. బుధవారం ఉదయం వచ్చిన డయల్ కాల్ మేరకు చీరాల వన్‌టౌన్ పోలీసులు, శక్తీ టీం సభ్యులు పట్టణంలోని ఉమెన్స్ కాలేజీ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పరీక్ష ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేక కాలేజీ ప్రిన్సిపాల్‌ను పరీక్షలు రాయేందుకు అనుమతించాలని వేడుకుంటూ కనిపించింది. ఫీజు చెల్లించకపోతే పరీక్షలకు అనుమతి ఇవ్వలేమని కాలేజీ యాజమాన్యం తెలిపిన నేపథ్యంలో, విద్యార్థిని పరిస్థితిని గమనించిన పోలీసులు స్పందించారు. చీరాల పట్టణ సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజ్యలక్ష్మి, హెచ్‌సీ రామారావు, శక్తీ టీం సభ్యులు పి.సి కే. సుబ్బారావు, పి.సి మామిడి కిరణ్ కుమార్ మరియు కాలేజీ ప్రిన్సిపాల్ శివరాత్రి స్నేహలత కలిసి సుమారు రూ.10,000 పరీక్ష ఫీజును చెల్లించి విద్యార్థినికి సహాయం చేశారు. పోలీసులు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# విద్యార్థులు చదువుల్లో క్రీడల్లో రాణించాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువులో,క్రీడల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని చిన్నగంజాం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. చిన్నగంజాం హైస్కూల్లో బుధవారం ఘనంగా హైస్కూల్ వార్షికోత్సవం మరియుపదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్లో పండుగ వాతావరణం నెలకొంది.పాఠశాల వేదికనిఈసందర్భంగా అందం గా అలంకరించారు. అనంతరం హై స్కూల్ హెచ్‌ఎంవార్షికనివేదికను, పాఠశాల సాధించిన విజయాలను వివరించారు. గతసంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, ఈసంవత్సరంకూడా అంతకంటే ఎక్కువ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతిసబ్జెక్టులో మెలకువలను పరీక్షల్లో సులభంగా మార్కులు సాధించేవిధానాలను అన్నిసబ్జెక్టు టీచర్లు వివరించారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో, డ్రాయింగ్, క్రాఫ్ట్,ఆటల్లోమెరుగైన ఫలితాలుసాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 కోటేశ్వరరావు, కడవకుదురు హై స్కూల్ హెడ్మాస్టర్ కుర్ర రామారావు,కొత్తపేటహైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ ఏసుదాసు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## నలభై దినాల ఉపవాస శ్రమల దినాలు ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు ప్రభువు సిలువలో పొందిన శ్రమలను జ్ఞాపకం చేసుకుంటూ క్రైస్తవులు ఆచరించే నలభై దినాల ఉపవాస కూడికలు సాల్వేషన్ ఆర్మీ సెంట్రల్ కోరు నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు మండల నాయకులు మేజర్ వి యేసుపాదం ముఖ్య సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు ప్రభువు వారు సిలువలో పొందిన మరణము ద్వారా పాపికి రక్షణ కలుగునని, మానవులు చేసిన ప్రతి పాపము తుడిచి వేయబడినదని ఆయన తెలియ జేశారు. సంఘ కాపరులు మేజర్ యోబు మేజర్ జ్యోతి ఈ కార్యక్రమమును నడిపించారు. అదేవిధంగా సి బి జడ్ చర్చ మిలీనియం కోర్ నందు కూడా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ సామ్రాట్, లెఫ్టినెంట్ వరలక్ష్మి,సంఘ పెద్దలు బెనర్జీ మీనన్ సుందరదాస్, కొర్నేలీ మేకతోటి శరత్ ప్రవీణ్, బుర్ర చంటి, బండి అబ్రహం పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేష్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక వడ్డెర పాలెం మండల పరిషత్ పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్‌ఓ) బి..సీహెచ్. ఓబులేష్ తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో తల్లులు,పిల్లలతో, డి.ఆర్.ఓ ఓబులేష్ ఈ సందర్భంగా క్వాలిటీ పౌష్టికాహారం తదితర వాటిపై డిఆర్‌ఓ. ఓబులేష్ సమీక్షించారు. చిన్నారులకు, తల్లులకు అందించే పౌష్టికాహారం పై తగు జాగ్రత్తలపై డిఆర్‌ఓ. ఓబులేష్ అంగన్వాడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వీరి వెంట తాహసిల్దార్. ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ. ఇవాంజెలిన్, అంగన్వాడీ సూపర్వైజర్లు నాగలక్ష్మి, దేవసేన, జ్యోతి, శివ నాగ రాజి, అంగన్వాడీ టీచర్ పద్మావతి,పాల్గొన్నారు.

## సర్వే త్వరగా పూర్తి చేయండి: ఎంపిడివో గంగాధర్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొని వంద శాతశీ పూర్తి చేయాలని ఎంపీడీవో రెడ్డిగంగాధర్ తెలిపారు. బుధవారం మండలంలోని కంకణంపాడు, వెలిగండ్ల, పి.రాళ్లపల్లి తదితర గ్రామాల్లో జరుగుతున్న సర్వేను పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను త్వరగా పూర్తి చేయాలని మండలంలో పనిచేస్తున్న స్వర్ణ గ్రామ సిబ్బంది అందరూ పాల్గొని 100శాతం సర్వే పూర్తి చేయాలని ఏ శాఖ వారికి మినహాయింపు లేదని సర్వేలో ఎవరు పాల్గొనకపోయినా శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు సర్వేపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఉంటుందని ఈ నెల 22వ తేదీ లోపల ప్రతి సిబ్బంది సర్వే పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం కంకణంపాడు పంచాయతీలోని చెత్త సంపద కేంద్రం షెడ్డును సందర్శించి పరిశీలించారు. ప్రతి పంచాయతీలో చెత్త సంపద షెడ్డు వినియోగంలో ఉండాలన్నారు. ఇంటి పన్నుల వసూలు త్వరగా పూర్తి చేయాలని గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. మండలంలోని ప్రజలందరూ సర్వేలో స్వచ్ఛందంగా పాల్గొని సర్వేకు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్, డిప్యూటీ ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉమెన్స్ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ టీం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినిలకు డ్రగ్స్, సైబర్ క్రైమ్,గంజాయి లాంటి మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల క్రైమ్ డిఎస్పి, బాపట్ల ఇన్చార్జి డిఎస్పి జగదీష్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ .. నేటితరం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై విద్యార్థి దశలోనే వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అటువంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. చిన్న వయస్సులోనే మాదకద్రవయ్యలపై అవగాహన కలిగి వాటికీ దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి వంటి తుసుకుంటే మీ జీవితాలపై ప్రభావం చూపుతుంది అ తరువాత మీ జీవితం నాశనం అవుతుంది. ఈ మత్తు పదార్థాలు సేవించడం వలన విద్యార్థి దశలోనే మత్తుకు బానిసై మీరు చేరుకోవలసిన లక్ష్యం చేజారిపోతుందని మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ గంజాయి సేవిస్తే 1972 కి కాల్ చేయాలనీ మీ వివరాలు గొప్యంగా ఉంచుతామని విద్యార్థినీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐ హరిత, ఈగల్ టీం, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



## పుణ్య ఫలాల రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ నెల దీక్షలు ఈనెల 19 వ తేదీ నుండి ప్రారంభమవుతాయని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జానీ తెలిపారు . స్థానిక అంజుమన్ మసీద్ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్ర మాసమైన రంజాన్ దీక్షలు నేటి నుండి ప్రారంభమవుతాయన్నారు. పట్టణంలోని 17 మసీదులో రంజాన్ మాసానికి సంబంధించిన అన్ని సదుపాయాలు ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు . ప్రతి ఒక్క ముస్లిం విధిగా ఈ దీక్షలో పాల్గొని దేవుని ఆశీస్సులు దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. జకాత్ ఇవ్వగలిగే స్తోమత ఉన్న ముస్లిం సోదరులు కూడా విధిగా చెల్లించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా జమేదార్ పేట ,ఇస్లాంపేట బరియల్ గ్రౌండ్లో రంజాన్ కు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సెక్రటరీ అబ్దుల్ కరీం వైస్ ప్రెసిడెంట్ బాజీవలి సభ్యులు అబ్దుల్ మజీద్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## యూత్ ఫెస్టివల్‌లో సెయింట్ ఆన్స్ వాలీబాల్ జట్టు రన్నర్స్



వేటపాలెం, మేజర్‌న్యూస్ : స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి వాలీబాల్ జట్టు విశిష్ట ప్రతిభ కనబరిచింది. విజ్ఞాన్ యూనివర్సిటి, వడ్లమూడిలో నిర్వహించిన జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్ "విజ్ఞాన్ మీ వి ఏ ఉత్సవ్2026"లో జరిగిన వాలీబాల్ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచింది. దేశవ్యాప్తంగా 46 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో సెయింట్ ఆన్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరింది. ఎస్.ఆర్.యన్ జట్టుతో జరిగిన తుది పోటీలో సమర్థంగా ఆడి రన్నర్స్‌గా నిలిచి నగదు బహుమతి అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు.జట్టులో ఆర్. రమణ, జి.వి.ఆర్. తేజా రెడ్డి, కె. ఆంద్రూస్, జి. మైకేల్, కె. డాని, కె. సాయి కుమార్, యం. రేవంత్ వెంకట మణికుమార్‌లు పాల్గొన్నట్లు వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాసరావు వెల్లడించారు.ఇదే ఉత్సవంలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో షాహిద్, అభిరామ్‌లు బంగారు పతకాలు సాధించగా, అభిరామ్ రజత పతకాన్ని కూడా అందుకున్నాడు.ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి, డైరెక్టర్ (అక్రిడిటేషన్స్) డాక్టర్ సి. సుబ్బారావు, డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) వనమా దొర నాగ సాయినాద్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జట్లను అభినందించారు.

## అసెంబ్లీ సమావేశాలను వీక్షించిన హిందూ కళాశాల విద్యార్థులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: అమరావతిలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలను వీక్షించేందుకు చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలానికి చెందిన బండ్ల బాపయ్య హిందూ కళాశాల విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారు. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించడం ఆనందంగా ఉందన్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్తో కలిసి విద్యార్థులను కలుసుకుని ముచ్చటించారు.విద్యార్థి దశ నుంచే రాజకీయ చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభల పనితీరు, ప్రజా సమస్యలపై చర్చల విధానం వంటి అంశాలను ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా బాధ్యతాభావం, ప్రజాసేవా స్పూర్తి మరింత బలపడుతుందని తెలిపారు.

## నేటి నుంచి రంజాన్ నెల ప్రారంభం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం అయిందని రేపల్లె నియోజకవర్గం గవర్నమెంట్ హాజీ ఖాజీ సయ్యద్ తయ్యాబ్ అహ్మద్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం అయ్యింది . గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. రంజాన్ మాసం ప్రారంభం అయ్యిందంటే చాలు ముస్లింలందరూ ఉపవాస దీక్షలను ప్రారంభిస్తారు. ఫార్సీలో ఉపవాసాన్ని రోజా అని అంటారు. ఈ ఏడాది పవిత్ర మాసం ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం ఉదయం సెహ్రీతో ప్రారంభమవుతుంది. సాయంత్రం ఇఫ్తార్ తో ఉపవాసాన్ని విరమిస్తారు. ఉపవాస దీక్షలు ఎందుకంటే ఉపవాసం అంటే దేవుడి కోసం ప్రాపంచిక సుఖాలను వదిలేయడం అని అర్థం. ఉపవాస దీక్ష అంటే తపస్సు చేయడం వంటిదని ముస్లిం పెద్దలు చెబుతారు. ఒక వ్యక్తి తమ కోరికలను, ఆహారం వంటి వాటిని త్యాగం చేసి దేవుడిపై పూర్తిగా శ్రద్ధ వహించడం. అంటే బయటి ప్రపంచానికి దూరంగా ఉంటూ అంతర్గత ఆధ్యాత్మిక ప్రపంచానికి దగ్గరగా చేరుకోవడం. అంతేకాదు ప్రతి వ్యక్తిలో ఉన్న అజ్ఞానం తొలగించుకుని జ్ఞానం అనే వెలుగులోకి వెళ్లడం. రంజాన్ నెల ప్రత్యేకతల గురించి వివరించారు నియోజకవర్గ సోదరి సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సయ్యద్ సుహేబ్, సయ్యద్ హన్ఫి జా హెడ్ హాఫిజ్, ఆలీమ్ లు పాల్గొన్నారు.

# కనెక్టివిటీ కోసం రైళ్ళ సమయాల్లో మార్పులు చేయాలి









రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రయాణికుల ద్వారా అత్యధిక ఆదాయాన్ని సమీకరిస్తున్న గుంటూరు జోన్లో రేపల్లె రైల్వే స్టేషన్ కు నూతనంగా గుంటూరు నుండి బయలుదేరి వెళ్లే పలు ట్రైన్లకు కనెక్టివిటినీ మెరుగుపరుచుకునేందుకు, రైళ్ల పొడిగింపు, నూతన రైళ్ళు ఏర్పాటుకు నూతన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పడుతున్న తరుణంలో చక్కటి అవకాశం. తీర ప్రాంత ప్రజలు సరైన ప్రజా రవాణా సౌకర్యాలు, సమయపాలనలు లేకపోవడం వలన విద్య వ్యాపార ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోలేక సతమతమవుతున్న ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తీర ప్రాంతం నుండి ప్రయాణించే ప్రయాణికులకు గుంటూరు స్టేషన్కు సరైన కనెక్టివిటీ లేకుండా పోయింది. కొత్త రైళ్లు ఏర్పాటు చేయాలన్న, ఉన్న రైళ్లను పొడిగించాలన్న రైల్వే బోర్డు అనుమతి తప్పనిసరి, అందుకు రైల్వే బోర్డుపై ఒత్తిడి తీసుకురావడానికి స్థానిక ఎంపీ, మినిస్టర్లు బోర్డు పై పలుమార్లు ఒత్తిడి తీసుకురావాల్సి ఉంది. ఇది ప్రయాస గనుక, అందుబాటులో ఉన్న డెమో రైళ్ళు ఉపయోగించుకుని సరైన సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులు రేపల్లె గుంటూరు మధ్య నడిచే రైళ్ళకు కనెక్టివిటీ కొరకు రేపల్లె, గుంటూరు రైళ్ల సమయపాలనలో కొద్దిపాటి మార్పులు చేర్పులు చేయవలసి ఉంది. గుంటూరు ప్లాట్ఫారం నెంబర్ 3 మీదుకి రైలు నెంబరు 67247 రాత్రి 8 గంటలనుండి ఉదయము 7:30 గంటల వరకు ఖాళీగా ఉంటుంది. హైదరాబాద్ నుండి గుంటూరు వరకు నడిచే పల్నాడు ఎక్స్ప్రెస్ ట్రైన్ ప్లాట్ఫారం 2 మీదకు చేరుకుంటుంది. ఈ ట్రైన్ రేపల్లెకు కనెక్టివిటీగా ఖాళీగా ఉండే నర్సాపూర్ డెమో ట్రైన్ 8:30 కి బయలుదేరిన రేపల్లెకు రాత్రి 10:30కు చేరుకుంటుంది. ఇది రేపల్లె లో మరుసటి ఉదయం 5:30 కు బయలుదేరిన గుంటూరు నుండి బయలుదేరి వెళ్లే సింహాద్రి ట్రైన్ 17239 ఉదయం 7:55కు కనెక్టివిటీ వస్తుంది, రేపల్లెలో ఉదయం 4:09 గంటలకు బయలుదేరి మార్కాపురం ట్రైన్ అర గంట ముందు 3:30 గంటలకు బయలుదేరిన గుంటూరు నుండి బయలుదేరే పల్నాడు, గోల్కొండ (12747 పల్నాడు ఉదయం 5:45 గంటలకు; 17201 గోల్కొండ ఉదయం 6:00 గంటలకు) రైళ్లకు కనెక్టివిటీ ఏర్పడుతుంది. తర్వాత 9:30 నుండి 1:00 వరకు మధ్యలో రేపల్లె ఒక్క డెమో ట్రైన్ కూడా లేకపోవడం వలన మధ్యాహ్నం తెనాలిలో ఉండే జన్మభూమి ట్రైన్ కి కనెక్టివిటీ లేకుండా పోయింది, మధ్యలో ఒక డెమో ట్రైన్ నడిపిన జన్మభూమి ట్రైన్ కు, గుంటూరు నుండి 17228 డోన్ మధ్యాహ్నం 1:00 గంటలకు నడిచే ట్రైన్ కు కనెక్టివిటీ ఏర్పడుతుంది. మధ్యాహ్నం రేపల్లెలో ఒంటిగంట నుండి బయలుదేరే ట్రైన్ తెనాలికి మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుని 3:30 గంటలకు గుంటూరు బయలుదేరుతుంది, ఈ ట్రైన్ సమయము అరగంట ముందుకు జరిపి 3:00 గంటలకు తెనాలి నుండి గుంటూరుకు బయలుదేరిన, గుంటూరులో రైలు నెంబర్ 17261 తిరుపతి సాయంత్రం 4:30 గంటలకు నడిచే ట్రైన్కు కనెక్టివిటీ ఏర్పడుతుంది. సికింద్రాబాద్ నుండి రేపల్లె నడిచే రైలు నెంబర్ 17645 గుంటూరుకు సాయంత్రం 5:15 తీసుకొచ్చి 5:30 బయలుదేరిన, గుంటూరుకు 6:10 కి వచ్చే శబరి ఎక్స్ప్రెస్ కు ఎటువంటి ఆటంకం లేకుండా రేపల్లెకు రాత్రి 7:45 కు వచ్చి అదే డెల్టా ట్రైన్ 8:30 గంటలకు బయలుదేరితే గుంటూరుకు 10:30 చేరితే, గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్లే రైలు నెంబర్ 17243 రాయగడ రాత్రి 11:00 గంటలకు బయలుదేరే రైలుకు కనెక్టివిటీ ఏర్పడటమే కాకుండా, డెల్టా ట్రైన్ ఉదయం సికింద్రాబాద్ కు 5 గంటలకు, లింగంపల్లి 7 గంటలకు చేరుకొనుట ద్వారా తీర ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతం నుండి విద్యా ఉద్యోగ వ్యాపారాలు చేసుకోవడానికి వారి వారి గమ్యాలు తగిన సమయాల్లో చేరుకోవచ్చు. జోనల్ స్థాయిలో ఆపరేషన్స్ విభాగంలో కీలక స్థాయి ఆంధ్ర అధికారి ఉండటం, ఈ అవకాశాన్న వినియోగించుకుని ప్రజలకు పట్టణాలతో మెరుగైన కనెక్టివిటీ ఏర్పడటం ద్వారా తీర ప్రాంతంలో ఉద్యోగ వ్యాపార విద్య అవకాశాలు మెరుగుపరచబడి అభివృద్ధి గణనీయంగా పెరుగుతుందని అందువలన వివిధ రైళ్ల సమయాలలో మార్పులు చేర్పులు చేయాలని, రైల్వే బోర్డు అధికారులతో అవసరత లేకుండానే, ప్రాంతీయ రైల్వే అధికారులు సహకారంతో నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాలు కల్పించడం కోసం ప్రజాప్రతినిధుల రైల్వే అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని తీర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# కనిపించిన నెలవంక.. రంజాన్ మాసం ప్రారంభం

- నేటి రాత్రి నుంచి తరావీహ్ నమాజ్
- రేపు తెల్లవారుజాము నుంచి ఉపవాసాలు
- ముస్తాబైన మసీదులు



రేపల్లె, మేజర్‌న్యూస్: ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. బుధవారం నెలవంక కనిపించగా, గురువారం నుంచి ఉపవాసాలు ప్రారంభంకానున్నాయి. నెలరోజుల అనంతరం షవ్వాల్ నెలవంక కనిపిస్తే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ఈ మాసంలోనే దివ్య ఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం. ఖురాన్‌లోని 30 అధ్యయాలు ఈ మాసంలోనే పూర్తి చేస్తారు. దీనినే తరావీహ్ నమాజ్ అంటారు. తరా వీహ్ నమాజ్ కోసం మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**నెలరోజులపాటు ఉపవాస దీక్షలు...**

రంజాన్ మాసంలో ముస్లింలు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారు. దైనిక పనులు చేస్తూ కఠోర ఉపవాసం (రోజా) చేస్తూ అల్లాహ్ ను స్మరిస్తారు. నిరుపేదలు పడే ఆకలి బాధ ఎలా ఉంటుందో ఉపవాసాల మూలంగా అనుభవంలోకి వస్తుంది. ఉపవాసం అంటే కేవలం నీరు, ఆహారం తీసుకోవడమే కాదు. అన్ని రకాల చెడు కార్యాలు, అన్యాయం, అధర్మం, కామ కోరిక లు మనసులోకి రానివ్వకుండా పాపక్రియల నుంచి దూరంగా ఉంటూ అల్లాహ్ స్మరణ చేస్తూ తనకు తాను అంతర్గతంగా ఆత్మ ప్రక్షాళన చేసుకోవడం.

**రంజాన్ దీక్ష ప్రాముఖ్యత**

రంజాన్ ఉపవాస దీక్షలో సహరీ, ఇఫ్తార్ ముఖ్యమైనవి. తెల్లవారుజామునే నిర్దేశిత సమయంలో అన్న పానీయాలు తీసుకోవాలి. దీనినే సహరీ అంటారు. ప్రతి రోజు కొన్ని నిమిషాల తేడా తో సూర్యాస్తమయం లో ఉపవాస దీక్ష విరమిం చడమే ఇఫ్తార్. తెల్లవారుజామున ఉపవాస దీక్షా సమయం ప్రారంభమైన నాటి నుంచి సాయంత్రం వరకు ఎలాంటి ఆహార పానీయాలు తీసుకోరాదు. నోటిలో ఊరే లాలాజలం కూడా మిం గ ఓకుండా ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష పాటి స్తారు. సాయ ంత్రం వేళ మగ్రిబ్ నమాజ్ కు ముం దు ఇఫ్తార్ ను ఖర్జూర, ఇతరత్రా ఫలాలతో విరమిస్తారు.

**ఉపవాసాలు ఇలా..**

రంజాన్ మాసాన్ని మూడు భాగాలుగా వర్గీకరిస్తారు. మొదటి పది రోజులు దైవ కారుణ్యానికి ప్రతీక. తర్వాత పది రోజులు క్షమాభిక్షకు ప్రతీక. చివరి పది రోజులు నరకం నుంచి విముక్తికి ఉపకరిస్తాయని అభివర్ణించారు.



## చెస్ పోటీలకు ఎంపికైన చందలూరు విద్యార్థులు

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలులోని మినీ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన చెస్ పోటీలలో చందలూరు నుండి అండర్ 15 విభాగంలో కే.రాజవైష్ణవి ప్రథమ బహుమతిని అండర్ 17 విభాగంలో జి.నవ జయంతి తృతీయ బహుమతిని గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 21వ తేదీ రాష్ట్రస్థాయిలో తిరుపతిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గురు ప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ బాల నరసింహులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.



## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: కమిషనర్

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేని పక్షాన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీరామ్మూర్తి హెచ్చరించారు. దరిశి పట్నంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. తోపుడు బండ్లు రోడ్డు మీద ఉంచి ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దని చిరు వ్యాపారులకు ఆయన సూచించారు. త్వరలోనే చైర్మన్ అనుమతితో పట్టణ సుందరీకరణ పనులు చేపడుతామని ఆయన తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ఆయన కోరారు. దర్శి అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ శ్రీరామమూర్తి కోరారు.

## 21 లోపు దరఖాస్తు చేసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: సర్కిల్ పరిధిలోని పొదిలి మండలం కుంచేపల్లి పంచాయతీ, తర్లుబాడు పంచాయతీలలో రెండు మద్యం దుకాణాల ఏర్పాటుకు ఈనెల 21లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సిఐ టి.అరుణ కుమారి తెలిపారు. ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 30,2026 వరకు కూడా దుకాణాలు నిర్వహించుకోవడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 21 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు చెల్లించాలన్నారు. దరఖాస్తు ఫీజు తిరిగి చెల్లించబడదని తెలిపారు. ఈ నెల 23న ఒంగోలులోని ప్రకాశం భవనంలో లాటరీ తీసి దుకాణాలు కేటాయిస్తారని తెలిపారు.

## విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు ఎమ్మెల్యే భూమి పూజ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల విద్యుత్ శాఖ జయంతిపేట డి1 సెక్షన్ పరిధిలో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణంకు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందడంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాన్ తామస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.